VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376

* * * Regd No. H-203



మా స్టాకిలుగా వుండుటకు మీకిష్టమేనా!

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 114] విజయవాడ • 8-7-1964 బుధవారం [4 పేజీలు 7 న. పై

పంచాయతీసమితులను పునర్నిర్మిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు చెల్లవని హైకోర్టు తీర్పు

కొందరు దాఖలుచేసిన రిట్ పిటీషన్లపై నిర్ణయం

హైకోర్టు నిర్ణయాన్ని ప్రభుత్వం గౌరవించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రకటన

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

హైదరాబాద్, జూలై 7

పంచాయతీ సమితులను పునర్నిర్మాణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు చెల్లనేరవని నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

పంచాయతీ సమితుల పునర్నిర్మాణం చెల్లదనికొంతమంది రిట్ పిటీషన్ దాఖలు చేసిన దృష్ట్యా హైకోర్టు ఈ తీర్పు ఇచ్చింది ప్రభుత్వం తన ఉత్తర్వును క్రమబద్ధం చేయటానికి ఈ సమితులలో తిరిగి ఎన్నికలు జరపవలసి యుంటుంది.

హైకోర్టు తీర్పుపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన చేస్తూ, హైకోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవించాలని, తిరిగి అసమితులలో ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు తిరిగి జరపకుండా ప్రభుత్వం తనమోగడ జారీచేసిన ఉత్తర్వులను క్రమబద్ధం చేయడానికి దర్యాప్తు తీసుకోరాదని కోరారు.

బ్యాంకు పరిశ్రమను జాతీయం చేయాలి

బ్యాంకు ఉద్యోగస్థుల కేంద్ర కమిటీ డిమాండు

అలహాబాద్, జూలై 6

అఖిలభారత బ్యాంకు ఉద్యోగస్థుల సంఘ కేంద్ర కమిటీ నేడిక్కడ దేశంలోని బ్యాంకు పరిశ్రమనంతటిని వెంటనే జాతీయం చేయవలసినదిగా కోరింది

ధరలను అదుపులో పెట్టే దుకు, వస్తువుల సంగ్రహణను నిరోధించేందుకు ఆహారధాన్యం అక్రమ నిల్వలను నిరోధించేందుకు బ్యాంకు పరిశ్రమ జాతీయకరణ ఎంతేని అవసరమని సంఘ కార్యదర్శి శ్రీ హెచ్. యల్. పర్వన్ తమ ప్రసంగంలో చెప్పారు. బ్యాంకు పరిశ్రమ జాతీయకరణతో బాటు అర్థిక శక్తిపై గుత్తాధిపత్యాన్ని, విదేశీ మారక ద్రవ్య తదుపరులను అరికట్టాలని చెప్పారు.

దేశాయ్ట్రిబ్యునల్ తీర్పు గురించి ప్రస్తావిస్తూ, ఆ తీర్పు జూలై 30 తేదీతో ముగుస్తుందని, ప్రభుత్వం ఆ తీర్పు కాలపరిమితిని పొడిగించని పక్షంలో మేనేజిమెంటుకు వ్యతిరేకంగా అదనపు పని చేయకుండా సహాయ నిరాకరణోద్యమాన్ని దేశవ్యాప్తి బ్యాంకు ఉద్యోగస్థులందరూ ప్రారంభించగలరన్నారు.

అంతకుముందు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకర్ (యస్. పి.) మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులో ఐక్యతను, సంఘటితశక్తిని పాదిందవలసినదిగా అభ్యర్థించాడు సంఘశక్తిని బలహీన పరచేవారిపట్ల జాగ్రత్తవహించవలసినదిగా కోరుతూ సంఘం మే గతంలో ఉద్యోగస్తుల పరిస్థితులను మెరుగు పర్చిందని చెప్పారు.

రష్యా భారత్ వ్యాపారం

న్యూఢిల్లీ, జూలై 6

సోవియట్ భారతదేశాలమధ్య వ్యాపారం గత సంవత్సరం మొదటి నాలుగు మాసాల కంటే ఈ సంవత్సరం మొదటి నాలుగు మాసాల్లో దాదాపు రెట్టింపు పెరిగినట్లు ఇక్కడ తెలియవచ్చింది.

గమనిక

9-7-64 గురువారం 'విశాలాంధ్ర' పత్రిక పొగాకు ప్రత్యేక అనుబంధంతో 12 పేజీలతో వెలువడుతుంది.

నెం 0-13 న పై ఏజెంట్లు, పాఠకులు గమనించగోర్తాము.

—మేనేజరు
విశాలాంధ్ర

విజయవాడ సెంటల్ స్టోర్స్ ఎన్నికల ఘటనలపై విచారణ

సహకారమంత్రి ఉత్తర్వు

హైదరాబాద్, జూలై 6

నిన్న విజయవాడలో కో-ఆపరేటివ్ సెంటల్ స్టోర్సు ఎన్నికలలో జరిగిన ఘటనలపై విచారణ జరుపవలసిందిగా సహకార శాఖ మంత్రి శ్రీ కోట రామస్వామి నేడిక్కడ ఉత్తర్వు జారీచేశారు.

విజయవాడ నుండి మంత్రి వే దిక్కడకు వచ్చారు. విజయవాడలో డా॥ టి. ఏ. యస్ దళపతిరావు, శ్రీ బుద్ధూస్‌గార్లు మంత్రిని కలుసుకొని సంఘటనల గురించి తమ అభిప్రాయాలను చెప్పారు.

విజయవాడలో జి యస్ రాజు తనను కలుసుకొనలేదని మంత్రి చెప్పారు.

శ్రీ రామస్వామి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ రిజిస్ట్రార్ శ్రీ యస్ ఏ. బాలసుబ్రహ్మణ్యంతో చర్చలు జరిపారు. విజయవాడ ఘటనలపై విచారణ జరిపి వీలైనంత త్వరలో ఒక నివేదికను సమర్పించగా విజయవాడలోని కో-ఆపరేటివ్ సొసైటీల రీజినల్ జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ దక్షిణామూర్తిని కోరారు.

జాయింట్ రిజిస్ట్రార్ మంత్రి నివేదిక అందిన తదుపరి తగు చర్యను తీసుకుంటానని చెప్పారు.

జనసంఘం మతపార్టీ కాదట!

న్యూఢిల్లీ, జూలై 6

జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ ఎ. ఎ. జైన్ కమిటీ మత తత్వ సమస్యను పరిశీలించి ఇచ్చిన నివేదికను గురించి ప్రస్తావిస్తూ జనసంఘం మత పార్టీ కాదన్నారు.

జైన నివేదికను, ఆత్మశుద్ధి ఉన్నతి నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకై నాల్గు సంవత్సరాల అనంతరం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ వెలువరించిందని శ్రీ దీనదయాళ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో మత సంపర్కతలను అరికట్టేందుకు కమ్యూనిస్టులు కాంగ్రెస్‌లోపార్టీలోని అతివాదులుజనసంఘాన్ని నిందించారన్నారు జబల్‌పూర్‌లో జరిగిన న్యాయవిచారణ నివేదికను ప్రచురించటానికి ప్రభుత్వం భయపడిందన్నారు

భారతదేశంలో రాజకీయ అభిప్రాయాల ప్రచారాన్ని నిరోధించే ఏ చర్య తీసుకొన్నప్పటికీ అది భారతదేశ అనైక్యతకు, బలహీనతకు కారణమౌతుందని దయాళ్ అన్నారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన

మధ్యప్రదేశ్‌లో

భోపాల్, జూలై 6

ఆహారధాన్యాల, జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మధ్యప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీ రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన చేయాలని నిర్ణయించింది.

రాష్ట్ర సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్ష కమిటీ రాష్ట్ర ప్రభుత్వ ఆహార విధానాన్ని, అందిస్తూ తీర్మానించింది. ధరలను అదుపులో పెట్టలేకపోయినందుకు రాష్ట్రంలో కరువు పరిస్థితి ఏర్పరిందని కమిటీ తీర్మానంలో పేర్కొన్నది.

ఆగస్టు 9 న జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు ఏర్పాటు చేయటం ఆందోళనలో ఒక భాగమని ప్రధానంగా కరువు ప్రాంతాలలో ఈ ఆందోళనా కార్యక్రమాన్ని పాగించాలని తీర్మానంలో పేర్కొన్నారు.

పనులనయుంగనుక రైతులు ఎన్నికలలో పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉండదని అందుకై అక్టోబరులో జరుగనున్న మండాయితీ ఎన్నికలను వచ్చే సంవత్సరం వరకు వాయిదా వేయాలని కమిటీ మరొక తీర్మానం చేసింది.

తమ పార్టికి విధానసభలో 45 సంఖ్యాబలం ఉన్నదని, కనుక ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించే అర్హత గలదని సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రకటించింది. గత జనవరి ఎన్నికల అనంతరం 41 మంది సభ్యులుగల జనసంఘం, విధాన సభలో ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తుంది.

విజయవాడ స్టోర్సు ఉపాధ్యక్షుని రాజీనామా

డాక్టరు గద్దే పూర్ణచంద్రరావుగారి లేఖ

విజయవాడ జూలై 7

మొన్న ఇక్కడ జరిగిన విజయవాడ సెంట్రల్ స్టోర్సు ఎన్నికలలో జి యస్. రాజు వర్గం చే ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనట్లు ప్రకటించబడిన డాక్టరు గద్దే పూర్ణచంద్రరావుగారు తన పదవికి రాజీనామా యిచ్చారు.

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్‌స్టోర్సు ఎన్నికలకు సంబంధించి ఇటీవలి కాలంలో వచ్చిన వార్తలు చూచిన తర్వాత, ఈ స్టోర్సు తగాదాలో భాగస్వామిని కావడానికి ఇష్టం లేక డైరెక్టరు పదవికి రాజీనామా యిస్తున్నాను" అని డాక్టరు గద్దే పూర్ణచంద్రరావుగారు సహకార మంత్రులకు యిచ్చిన రాజీనామా లేఖ పంపారు

షోంబే కాంగో ప్రధాని కావడం ప్రమాదకరం

సోవియట్ ప్రభుత్వ హెచ్చరిక

మాస్కో, జూలై 6

మోసే షోంబే తిరిగి కాంగో రావడం "అరిపబ్లిక్ అంతరంగిక శాంతికి అత్యంత ప్రమాదకరం మాత్రమే కాకుండా, భద్రతా సంఘానికి, ఐరాస సర్వసభ్య మహాసభ నిర్ణయాలకూ ఒక కొత్త సవాలు" అని సోవియట్ ప్రభుత్వం నేడు హెచ్చరించింది

కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే బాధ్యతను కాంగో అధ్యక్షుడు కసవుబు మోసే షోంబేకు అప్పగించిన విషయమైన సోవియట్ ప్రకటన పత్రాన్ని, ఐరాసలోని సోవియట్ ప్రతినిధి యన్. టి. ఫెడొరెంకో ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్‌కి నేడు అందజేశారు

ఈ ప్రకటనలో ఈదిగువ అంశాలున్నాయి:

కాంగోలో తమ విచ్ఛిన్నకార్యకలాపాలను సాగించుకోడానికి వలస పాలకవర్గాలు ఐరాస పతాకను ఒక ముసుగుగా ఉపయోగించుకున్నాడు కాంగో స్వాతంత్ర్యాన్ని, దాంగోభద్రతనూ ధ్వంసం చేసేందుకు వారిప్పుడు కొత్తకుట్ర పన్నుతున్నారు

సోవియట్ యూనియన్ ఈ విషయమై ఉపేక్షవహించ జాలదని కూడా సోవియట్ ప్రభుత్వం ఈ ప్రకటనలో హెచ్చరించింది.

పశ్చిమదేశాల రాయబారులతో షోంబే మంతనాలు

లియోపాల్డ్‌విల్లే జూలై 6

కాంగో కొత్త ప్రధానిగా నియుక్తులయిన వెనువెంటనే మోసె షోంబే చేసిన మొదటి పని, లియోపాల్డ్ విల్లేలో ఉన్న పశ్చిమ దేశాల దౌత్య ప్రతినిధులందరితో మాటా మంతనాలు జరపడం. తనను వచ్చి కలుసుకోవలసిందిగా ఆయన వీరి కందరికీ కబురు పంపారు. గతంలో కాంగోకు సహాయంచేసిన 'మిత్ర దేశాల' అండా సహాయమూ ఇక ముందు కూడా లభించేందుకై తాను కృషి చేస్తానని ఆయన ఈ పశ్చిమ దేశాల రాయబారులతో అన్నారు.

మరి పన్నెండు మంది సభ్యులుగల మంత్రి వర్గాన్ని తాను ఏర్పరుస్తానన్నారు. అంతా యథావిధిగా తన మంత్రివర్గంలోకి తీసుకుంటారట.

పాక్ ఆక్రమిత గిల్గిట్ ప్రాంతానికి అమెరికా విమానాలు

రావల్పిండి, జూలై 6

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోని గిలిట్ స్కార్దు ప్రాంతాలకు అత్యవసరంగా ఆహార పదార్థాలు మొదలయిన సరకులను చేరవేయడం కోసం అమెరికా యుద్ధ విమాన కాబుకు చెందిన 7 రవాణా విమానాలు పాక్ రాజధాని రావల్పిండి చేరుకున్నాయి పాక్ ప్రభుత్వం కోరికపై ఉచితంగా ఈ రవాణా జరిపేందుకు అమెరికా వారు అంగీకరించారట ఆ ప్రాంతాలకుమొత్తం ఇరవై లక్షల పౌనులు బరువుగల ఆహారపదార్థాలు వగైరాలన్నీ రెండు మూడు వారాలపాటు రవాణా చేస్తారట.

ఆ ప్రాంతాల్లో తీవ్రమైన ఆహారపదార్థాల కొరత ఏర్పడిందనీ, పాక్ విమానాలు సరకులను చేరవేయలేక పోతున్నాయనీ, అందువల్ల అమెరికా విమానాల సహాయం కోరాయనీ పాక్ వారు తెలపారు.

నెహ్రూపై సోవియట్ చలనచిత్రం

మాస్కో, జూలై 6

"భారతప్రభుత్వపు ఉత్తమ పుత్రుని సంస్మరణ" అనే పేరుతో మాస్కో సినిమా థియేటర్లలో జవహర్‌లాల్ నెహ్రూను గురించి ఒక చలనచిత్రాన్ని ప్రదర్శిస్తున్నారని, 'టాస్' వార్తాసంస్థ తెలిపింది.

నెహ్రూను 'విజ్ఞుడు, ప్రముఖరాజనీతిజ్ఞుడు, శాంతికోసం దీక్షతో పోరాడిన యోధుడు, సోవియట్ యూనియన్ మహా మిత్రుడు' అని ఈ ఫిల్మలో పేర్కొన్నారు.

నెహ్రూ చనిపోయినందుకు భారత ప్రజలతో పాటు సోవియట్ ప్రజలుకూడా ఎంతగానో దుఃఖించారో, ఈ ఫిల్ము చిత్రిస్తూంది మాస్కోలో గ్రేట్ యూనియన్ భవనంలో జరిగిన స్మారకసభలో మాస్కో ప్రజాజీవితానికి సంబంధించిన అన్ని రంగాల వారు ప్రసంగించడం ఈ చిత్రంలో చూపించారు భారత సోవియట్ దేశాలమధ్య అదంతలమైనమైత్రి నెహ్రూకు ఉత్తమోత్తమైన స్మారక చిహ్నం కాగలదనేశారం వారి ప్రసంగాలన్నిటిలోనూ ధ్వనించేంది.

రాజస్థాన్‌లో ప్రముఖ ధాన్యవర్తకుల అరెస్టు

ధాన్యాన్ని అక్రమంగా తరలించినట్లు ఆచూకీ

కోట, జూలై 6

రాజస్థాన్ ధాన్య వ్యాపార సంఘ అధ్యక్షుడు, మరి 24 గురు ధాన్య వ్యాపారస్తులు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని దొంగతనంగా రవాణా చేస్తున్నందుకుగాను అరెస్టు చేయబడ్డారు.

కోట జక్షన్ స్టేషన్ మాస్టరు, మరి ముగురు రైల్వే అధికారులు దొంగ రవాణాలో సహకరిస్తున్నందుకు అరెస్టు చేయబడ్డారు.

కాందిశీక శిబిరాలలో మోసగాళ్ల బెడద

న్యూఢిల్లీ జూలై 6

తూర్పుపాకిస్తాన్ హద్దులలోని శరణార్థుల శిబిరాలలోచేరి దొంగపేర్లు చెప్పుకొని మోసం చేస్తున్న వారిని గట్టిగా శిక్షించి, హెచ్చు జరిమానాలు వేసేటందుకు పునరావాసశాఖ గట్టి చర్యలు తీసుకొంటూంది.

ఎనిమిదేళ్ళూ పదేళ్లుగా దేశంలో స్థిరపడిపోయినవారు కొందరు కాందిశీకుల మధ్య చేరి డబ్బు సంపాదన కదోమార్గం చేసుకొంటున్నారు, నిర్వాసితులు రోజూ వేల సంఖ్యలో వస్తుండడంచేత వీరి ఆగడాలనుబట్టి గ్రహించడం కష్టంఅయి ఒక్కొక్కరు అనేక వర్యాయాలు పేరు మార్చుకొని, వెళ్లవలసినచోట్లకు టీటీలు సంపాదిస్తున్నారు కొత్తగా వచ్చినవారికి పని చూపుతామని మోసగిస్తున్నారు.

వీరి మోసాల మూలంగా పునరావాసశాఖ వారి పని మథిత కష్టం అవుతుంది.

అదనపుజీతం, పనిగంటల పెంపు

బట్టల పరిశ్రమలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, జూలై 6

బట్టల పరిశ్రమలో వారానికి 54 గంటలపని, వంతువారీ పెంపు పద్ధతి ప్రవేశపెట్టడానికై భారత ప్రభుత్వం ఆలోచిస్తూంది.

మూడవ ప్రణాళికాలక్ష్యాలను అందుకొనగలిగేటట్లు బట్టల ఉత్పత్తిని పెంచేటందుకిది తోడ్పడుతుందని భావన. జూలై 29, 30 తేదీలలో బెంగుళూరులో జరిగే 22 వ భారతీయ కార్మిక మహాసభలో కార్మిక నాయకులతో ఈ సమస్యలు చర్చిస్తారు.

రోజు పని గంటలు 8 నుంచి 9 చేస్తారు. తొమ్మిదో గంటకు ఓవర్‌టైమ్ జీతం ఇస్తారు. ఆదివారం అందరికీ సెలవు ఇవ్వడంగాక వంతువారీగా కార్మికులకు వారంలో ఓ రోజు సెలవు ఇస్తారు దీనివలన దినసరి వుత్పత్తి వారం చివరి వుత్పత్తి పెంచడానికి వీలు అవుతుంది.

మునిసిపాల్టీ బిల్లు శాసనసభకు తిరిగి సమర్పణ

హైదరాబాద్ జూలై

మునిసిపాల్టీ బిల్లును ప్రాంతీయ కమిటీ సుండి తిరిగినేడు శాసనసభకుసమర్పించబడింది. దీనిపై నేడు శాసనసభలో వర్షు ప్రారంభమయింది.

"పరస్పర అవగాహన విధానం"

అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గిస్తుందని కృశ్చేవ్

మాస్కో, జూలై 6

ఒకరి నొకరు అర్థం చేసుకొనే విధానం ఒకటి రూపొందితే విషయాన్ని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఇటలీ కాతినమితి రాసిన లేఖలో పేర్కొన్నారని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది. "అంతర్జాతీయ ఎరిస్థితి క్రమక్రమంగా మెరుగుపడడ ఈ విధానం వల్ల సాధ్యంకాగలదని నేను కూడా కృశ్చేవ్ రాశారని తెలిపింది.

"అందువల్ల ఉత్పన్నమయే పరస్పర చర్యాన్ని, అంతర్జాతీయ ఉద్రిక్తత సడలింపు అనే ఉమ్మడి లక్ష్యాలనాన్ని సాధించేందుకు విజ్ఞతతో ఉపయోగించుకోవాలి. ఆ పరస్పర విశ్వాసాన్ని పదిలపరచుకొని, పటిష్టం చేసుకోవాలి అని కృశ్చేవ్ రాశారు.

నైజీరియన్ ప్రధానమంత్రి రివిలిక్ (తూర్పుజర్మనీ) ఐరాసలో చేర్చుకొనే రోజు అట్టే దూరంలో లేదని కృశ్చేవ్ అన్నారు. అది ఎంత త్వరగా జరిగితే ఐరాస అధికారం అంతగా పెరుగుతుందని అన్నారు.

పార్టీ ఐక్యతకై సూత్రబద్ధ వైఖరికి పోటీపార్టీ తిరస్కృతి

ఐక్యతా చర్చలపై కేంద్ర కార్యదర్శివర్గ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 6

పోటీపార్టీ ప్రతినిధులతో ఇటీవల జరిగిన సంభాషణలపై పార్టీ కార్యదర్శివర్గం నేడు ఒకప్రకటనచేస్తూ పార్టీ ఐక్యతకై పార్టీ కార్యదర్శివర్గం సూత్రబద్ధమైన వైఖరిని అవలంబించగా, పోటీ పార్టీవారు షరతులు విధించే వైఖరిని అవలంబించారని, వారి సూచనలను ఆమోదించటమంటే, పార్టీ తనకుతానే ఆత్మహత్య చేసుకునే విధానాన్ని అవలంబించినట్లవుతుందని స్పష్టం చేసింది పార్టీ ఐక్యతను నిజంగాపోటీ పార్టీ ఇప్పటికైనా వాంఛిస్తుంటే అందుకు తగిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఇక వారిపైననేఉన్నదని కార్యదర్శి వర్గం తన ప్రకటనలో తెలియ చేసింది

ఆ ప్రకటనలో ఇలా ఉంది:

ఈ మధ్య న్యూఢిల్లీలో కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర బాధ్యులకూ సస్పెండ్ చేయబడిన నాయకులకు మధ్యఐక్యతకై జరిగిన సంభాషణలను గురించి కేంద్ర కార్యదర్శివర్గం ఈ దిగువ ప్రకటన చేసింది

"కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యదర్శివర్గప్రతినిధులకు, చీలిపోయినవారి ఎత్తిచూపులకు మధ్య ఐక్యతకై జరిగిన సంభాషణలు విపల మవటానికి వారు చేసిన నిర్మాణ ప్రతిపాదనలను కేంద్ర కార్యదర్శివర్గ ప్రతినిధులు (త్రోసిపుచ్చుటమే కారణమన్నట్లుగా పత్రికలలో వార్తలు వెలువడ్డాయి: ఈ సందర్భంలో ఎలాంటి అపోహలు లేకుండానే మన సంభాషణలను గురించి వాస్తవ వివరాలను తెలియజేస్తున్నాం.

పార్టీ ఐక్యతకై జూన్ 11 న శేడీన జాతీయ సమితి ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా లేదనీ, దాని ప్రాతిపదికపై తాము సంప్రతింపులు జరుపుతున్నామని కేంద్రకార్యదర్శివర్గ సభ్యులు స్పష్టం చేశారు. సంయుక్త పార్టీ మహాసభను జరిపేటందుకు ద్వారా పార్టీ ఐక్యతను సాధించేందుకు సూత్రబద్ధమైన దాఖలు చేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

మహిళా సంఘేమ డైరెక్టర్‌పై దర్యాప్తు

మహిళా సంఘేమశాఖ డైరెక్టర్‌పై వచ్చిన కొన్ని ఆరోపణల గురించి అత్యవసర కార్యదర్శి సామీక సంక్షేమశాఖ కార్యదర్శి దర్యాప్తు జరుపుతున్నారని మంత్రి శ్రీమతి సదాలక్ష్మి శ్రీ గోపాలకృష్ణ న్యాగారి మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

ఈ ఆరోపణలపై విచారణ ప్రారంభమై ఒక సంవత్సరమైనా ఏమి శ్రీ వాసిలాల అన్నారు.

ముఖ్యమంత్రి యింతకుకు సమాధానమిస్తూ ఆలస్యం జరిగినమాట నిజమేనని అంగీకరిస్తూ మరో ధైర్యం మనాలంలో యీ దర్యాప్తు పూర్తి చేయండ గలమని చెప్పారు

శ్రీ వాసిలాల అడిగిన మరో ఉప ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి ఆరోపణలు విచారణలో వున్న డైరెక్టరు సస్పెన్షన్‌లో వుండవలసిన ఉద్యోగి చేతనుకూడా యీ దర్యాప్తు జరిగితే బాగుంటుందని చెప్పారు.

పోటీ పార్టీవారి షరతులు

ప్రస్తుత కార్యదర్శివర్గాన్ని తొలగించాలని వైర్యన్ పదవిని ప్రధాన కార్యదర్శి పదవిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు పార్టీ మహాసభ సన్నాహాలకుగాను ఒక అధికృత కమిటీని నియమించాలని అధికృత పద్ధతిపైనే జాతీయ సమితి పనిచేయాలని ఏరాజకీయ నిర్మాణ సంబంధమైన సమస్యపై జోరాటీ పాయం ఉన్నా దానిపై మెజారిటీ సభ్యులు నిర్ణయం తీసుకోరాదని కూడా వారు డిమాండు చేశారు ముసాయిదా డాక్యుమెంటు తయారీకి, దాంగే వ్రాసిన ఉత్తరాలు చెప్పబడే లేఖలపైన విచారణ జరిపేందుకు అంగీకృత కమిషన్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ మహాసభకు విజయవాడ మహాసభ అనగా 1959 సభ్యత్వం ప్రాతిపదికగా ఉండాలి, సభ్యత్వ విషయమై ఉన్న వివాదాలను ఎత్తివేయడం ఒక అంగీకృత కమిటీకి నియమించాలని వారన్నారు.

పార్టీ మహాసభ సన్నాహాలకుగాను అంగీకృత కమిటీ ఉండాని వారు పట్టుబట్టటం జాతీయ సమితి మెజారిటీ నిర్ణయాలపై వీటో అధికారం ఉండాలని వారు డిమాండ్ చేయటం అంటే తమ పోటీ పార్టీ కమిటీలను రద్దు చేయాలని కాక పేరుకు మాత్రం ఐక్యంగా ఉన్నా పార్టీలో వాదిని ఆ విధంగానే కొనసాగాలనేది వారి వైఖరన్నమాట ఆనిధిగా పార్టీలో ఏ స్థాయిలోను తమకంగీకారంకాక పోతే వేరే జంగటానికి, లేదా నిర్జయి వటానికి వీలవేదన్నమాట, ప్రజాస్వామిక సంస్థగానే అ దులో మన కమ్యూనిస్టు పార్టీ ఈ ఆత్మగౌరవర వైఖరిని సహించలేదు అ ప్రాతిపదికగా కమ్యూనిస్టుపార్టీ మహాసభ సన్నాహాలు జరగవు. దానివల్ల పార్టీ ఐక్యత సాధ్యపడదని వారికి కేంద్ర కార్యదర్శివర్గ ప్రతినిధులు స్పష్టం చేశారు.

కాని పక్షాలు చేయబడినవారి ప్రతినిధులు ఈ సూత్రబద్ధ వైఖరిని త్రోసిపుచ్చారు ఇ తమిళుడు వీరిపంపిన ప్రతిపాదన లనే పునరుద్ఘాటించారు

పోటీ పార్టీవారి షరతులు

ప్రస్తుత కార్యదర్శివర్గాన్ని తొలగించాలని వైర్యన్ పదవిని ప్రధాన కార్యదర్శి పదవిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు పార్టీ మహాసభ సన్నాహాలకుగాను ఒక అధికృత కమిటీని నియమించాలని అధికృత పద్ధతిపైనే జాతీయ సమితి పనిచేయాలని ఏరాజకీయ నిర్మాణ సంబంధమైన సమస్యపై భేదాభిప్రాయం ఉన్నా దానిపై మెజారిటీ సభ్యులు నిర్ణయం తీసుకోరాదని కూడా వారు డిమాండు చేశారు ముసాయిదా డాక్యుమెంట తయారీకి, దాంగే వ్రాసిన ఉత్తరాలు చెప్పబడే లేఖలపైన విచారణ జరిపేందుకు అంగీకృత కమిషన్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ మహాసభకు విజయవాడ మహాసభ అనగా 1959 సభ్యత్వం ప్రాతిపదికగా ఉండాలి, సభ్యత్వ విషయమై ఉన్న వివాదాలను ఎత్తివేయడం ఒక అంగీకృత కమిటీకి నియమించాలని వారన్నారు.

పార్టీ మహాసభ సన్నాహాలకుగాను అంగీకృత కమిటీ ఉండాని వారు పట్టుబట్టటం జాతీయ సమితి మెజారిటీ నిర్ణయాలపై వీటో అధికారం ఉండాలని వారు డిమాండ్ చేయటం అంటే తమ పోటీ పార్టీ కమిటీలను రద్దు చేయాలని కాక పేరుకు మాత్రం ఐక్యంగా ఉన్నా పార్టీలో వాదిని ఆ విధంగానే కొనసాగాలనేది వారి వైఖరన్నమాట ఆనిధిగా పార్టీలో ఏ స్థాయిలోను తమకంగీకారంకాక పోతే వేరే జంగటానికి, లేదా నిర్జయి వటానికి వీలవేదన్నమాట, ప్రజాస్వామిక సంస్థగానే అ దులో మన కమ్యూనిస్టు పార్టీ ఈ ఆత్మగౌరవర వైఖరిని సహించలేదు అ ప్రాతిపదికగా కమ్యూనిస్టుపార్టీ మహాసభ సన్నాహాలు జరగవు. దానివల్ల పార్టీ ఐక్యత సాధ్యపడదని వారికి కేంద్ర కార్యదర్శివర్గ ప్రతినిధులు స్పష్టం చేశారు.

జాతీయ సమితి అధికారాన్ని గుర్తించాలని, మెజారిటీ నిర్ణయాలను తీసుకోనేహక్కు రద్దు చేయబడదని. పార్టీ మహాసభ సన్నాహాలను నిర్వహించేందుకు సరియైన సంస్థ కేంద్ర కార్యవర్గం ఎన్నుకొన్న కార్యదర్శివర్గమేనని కేంద్ర కార్యదర్శి ప్రతినిధులు ఖండితంగా చెప్పారు. దీనిపైన వారు తమ వైఖరిని ఎత్తిచూపుతూ జాతీయసమితి అధికారాన్ని తాము గుర్తిస్తామని, అయితేభేదాభిప్రాయాలున్న రాజకీయ, నిర్మాణ సంబంధమైనన సమస్యలపై పార్టీ మహాసభ జరిగేవరకు మెజారిటీ నిర్ణయం తీసుకోరాదని వారన్నారు.

అజయ్ ఘోష్ దని పోయిన తరువాత డాంగేను వైర్యన్‌గాను, నంబూదిరిపాద్‌ను ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకున్న కేంద్ర కార్యదర్శివర్గాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.

(మగతా 3 వ పేజీలో)

నెల్లూరువద్ద పెన్నపై రెండవ రైలువంతెన

దక్షిణ రైల్వే జనరల్ మేనేజరుచే ప్రారంభోత్సవం

నెల్లూరు, జూలై 7

నెల్లూరు వద్ద పెన్నానదిపై రెండవ రైలు వంతెనకు దక్షిణరైల్వే జనరల్ మేనేజరు శ్రీ హెచ్ డి సింగ్ నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ సింగ్ ప్రసంగిస్తూ ఈ ప్రాంతంలో ఇంటరైలు మార్గాలు అదనపు రైలు వంతెనలు నిర్మించడంద్వారా పరకుల రవాణా త్వరితగతిని సాగగలదనీ, ఇది వ్యాపారవర్గాలకేకాక ప్రజలకు కూడ లాభకారికాగలదనీ అన్నారు. సభకు మాజీ కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

బెజవాడవద్ద రెండవ రైలు వంతెన నిర్మాణం పూర్తి అయితే, దక్షిణ రైల్వే మండలంలో సరకుల రవాణాకు ప్రస్తుతమున్న పెద్ద అవరోధం పూర్తిగా తొలగిపో గలదని శ్రీ సింగ్ అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి తన ప్రసంగంలో రేణిగుంట తిరుపతి స్టేషన్ల మధ్యగల మీటర్ గేజిని బ్రాడ్ గేజిగా మార్చవలసిన అవసరమున్నదని నొక్కి చెప్పారు ఆంధ్రలో కొత్త రైలు మార్గాల నిర్మాణంపట్ల ఉపేక్షవహిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని శ్రీ గోపాలరెడ్డి విమర్శించారు. ముఖ్యంగా నెల్లూరును రాయలసీమతో కలిపే రైలుమార్గం నిర్మించడం చాలా అవసరమని అన్నారు.

సభకు స్థానిక అధికారులు, అనేకమంది ప్రజలు వచ్చారు.

పొగాకు మహాసభ

(ది 9-7-64 ఉదయం 9 గంటలకు గుంటూరు ఎ. సి. కాలేజి హాలులో)

ప్రారంభకులు: గౌ. శ్రీ మన్నూ భాయి షా
(కేంద్ర వాణిజ్యశాఖామాత్యులు)

అధ్యక్షులు: గౌ. శ్రీ కొత్త రఘురామయ్య
(కేంద్ర సహాయ శాఖామాత్యులు)

కేంద్ర డిప్యూటీ మంత్రులు శ్రీయుతులు S. V. రామస్వామి, ఫానవాజ్ ఖాన్, D. R. పవాన్, వివిధ శాఖలకు చెందిన ప్రధానోద్యోగులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖామాత్యులు గౌ శ్రీ అ బులరామరెడ్డిగారు పాల్గొనగలరు

నాటు, పశ్చిమీయా పొగాకు రైతులు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయప్రార్థన

ఇట్లు,
ఆహ్వాన సంఘం.

విశాలాంధ్ర

విద్రోహి షోంబే

కాంగో రాజకీయాలలోనేగాక అంతర్జాతీయ రాజకీయాలలోనే షోంబే పేరు విద్రోహానికి పర్యాయ పదమైంది. అట్టి షోంబే కాంగోకు నూతన ప్రధానిగా నియమితుడు కావడం కాంగో ప్రజలకే కాక యావత్ ప్రపంచానికి విభ్రాంతి కలిగించే దుర్వార్త.

ప్రధాని ఐన వెంటనే షోంబే చేసిన మొదటి ప్రకటన, పశ్చిమ రాజ్యాల సాయానికై చేసిన అభ్యర్థన. నిజానికి పశ్చిమరాజ్యాల, ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్య వాదుల, కీలుబొమ్మగానే అసలు షోంబే అధికారంలోకి వచ్చాడు.

బెల్జియం సామ్రాజ్యవాదుల బానిసత్వం నుండి కాంగో 1960 లో విముక్తి చెందింది. ఆఫ్రికా వీరుడు లుముంబా ప్రధాని ఐనాడు. లుముంబా ప్రధాని కావటం పాశ్చాత్య రాజ్యాలకూ ముఖ్యంగా బెల్జియం సామ్రాజ్యవాదులకు ఇష్టం లేదు. లుముంబా ప్రధాని ఐన కొద్ది రోజులలోనే తమ ఏజంటైన షోంబేకు ప్రోత్సాహమిచ్చి వారు తిరుగుబాటును రెచ్చగొట్టారు.

కాంగో సమైక్యత కేర్పడిన ప్రమాదాన్ని బరాస సాయంతో ఎదిరించగలననే నమ్మకంతో లుముంబా, బరాస సాయాన్ని అర్థించాడు. బరాస సేనలు కాంగోలో ప్రవేశించాయి.

కాని కాంగో స్వాతంత్ర్యం నుస్థిరం కాలేదు. అదినుండి బరాస సేనలు, షోంబే పట్ల 'మమకారం' చూపుతూనే వచ్చాయి. కాంగో అధ్యక్షుడైన కసవూబూ, అమెరికన్ల ప్రోత్సాహంతో, లుముంబాను పదవి నుండి తొలగించాడు. ఆ పిమ్మట లుముంబా నిర్బంధించ బడ్డాడు ఆ పిమ్మట ప్రపంచ ప్రజాభిప్రాయం అంతా నిర్ఘాంతపోయిన దారుణ సంఘటన- లుముంబా హత్య జరిగింది.

దినికంతకూ షోంబే ప్రత్యక్షంగానూ, పాశ్చాత్య సామ్రాజ్యవాదులు పరోక్షంగానూ బాధ్యులు.

లుముంబా హత్యతో షోంబే రక్త దాహం తీరకపోగా, వృద్ధి చెందింది. కాంగోలో సామరస్య సాధనకై వెళ్ళిననాటి బరాస కార్యదర్శి, డాగ్ హామర్షెల్డ్ విమానం, ఆకాశంలోనే బ్రద్దలై, తోడి ప్రయాణికులందరితోపాటు, హామర్షెల్డ్ కూడా దుర్మరణం పాలయ్యాడు.

తనతో సంభాషణలకై వస్తున్న హామర్షెల్డ్‌ను, కుట్రచేసి హత్యచేసింది షోంబేయేనని ప్రపంచమంతా గగ్గోలుపెట్టింది. బరాస అమెరికన్ సామ్రాజ్యవాదుల కుమ్మక్కు ఫలితంగా ఈ విషయమైన నిజం మాత్రం ఈనాటికీ బయల్పడలేదు.

ఆ పిమ్మట కాంగో సమైక్యతకు బరాస సేనలు విఘాతకర కొంత కృషిచేసి అతికష్టంమీద షోంబే రాజధాని అల్బర్ట్‌విల్లిని స్వాధీనం చేసుకున్నాయి షోంబే 1963 జూన్ 14 న కాంగో వదలివెళ్ళి బెల్జియంలో తలదాచుకున్నాడు

కాంగో కడగండ్లు అంతటితో గట్టెక్కుతాయని ప్రపంచం ఆశించింది. కాని అలా జరగలేదు

కాంగో ప్రధానిగా అదౌలా అధికారంలోకి వచ్చాడు. లుముంబా అనుచరుడైన గిజేంగా, కేంద్ర మంత్రి వర్గంలో తన కుడిభుజంగా ఉండగలడంటూ అప్పటి ప్రజలను నమ్మించి ఆయన స్వరాష్ట్రం నుండి ఆయనను తప్పించి కాంగో రాజధానిలియోపాల్డ్ విల్లికి చేర్చాడు

ఆపిమ్మట కొద్దిరోజులకే గిజేంగా నిర్బంధించబడ్డాడు. ఒక మారుమూల కోటలో నేటికీ ఆ వీరుడు మగ్గిపోతున్నాడు.

నమ్మకద్రోహానికి షోంబే, అదౌలా, కసవూబూలు — మారుపేర్ల పలే వ్యవహరిందారు.

ఈ విద్రోహానికి వ్యతిరేకంగా కాంగోలో ప్రజావిముక్తి పోరాటం ప్రారంభమైంది

1963 సెప్టెంబరు 30న జాతీయ విముక్తిసంఘటన ఏర్పడింది విముక్తి సంఘటన సేనలు కివూ క్విలు రాష్ట్రాలలో హెచ్చుభాగాలను ఇప్పటికే ఆక్రమించుకున్నాయి. కాటంగా రాజధాని అల్బర్ట్‌విల్లిసైతం విముక్తి సేనల వశమైంది.

అదౌలా, కసవూబూలు, ముఠాకు, అమెరికన్ సామ్రాజ్యవాదులకు కంగారు హెచ్చింది అమెరికా గూఢచారి సంస్థ బనసి ఐ.ఎ. తన ప్రత్యేక సైనిక బలగాలను అదౌలా ముఠాకు సాయంగా పంపింది అమెరికా వైలట్లతో టి 28 విమానాలు, విముక్తి సేనలపై దాడులు చేస్తున్నాయి

దక్షిణ వియత్నాంలో అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రత్యక్షంగా సైనికదాడిని, సాగిస్తూండగా, కాంగోలో అమెరికా గూఢచారి సంస్థ ఈ దారుణ చర్యలను కొనసాగిస్తున్నది.

బరాస, విముక్తిపోరాట ఉధృతం తగ్గలేదు. పరమకిరాతకుడైనషోంబేకు నాయకత్వం కట్టబెడితేగాని, తమ పన్నాగాలు నెరవేరవనే దుష్ట బుద్ధితో, అమెరికన్ల ప్రోత్సాహంతో, కాంగో అధ్యక్షుడు కసవూబూ, షోంబేను ఆహ్వానించి, ప్రధానిగా పట్టం కట్టాడు

బరాస సేనలు జూన్ 30 న కాంగో నుండి పూర్తిగా నిష్క్రమించాయి ఆ సందర్భంలో బరాస కార్యదర్శి యూథాంట్ ఒక ప్రకటనచేస్తూ కాంగోలో బరాస పని ముగిసిందని, ఇక కాంగో వ్యవహారాలు ఒక దోవకు రాగలవనే ఆశాభావం వెలిబుచ్చారు.

కాని జరుగుతున్నది అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది కాంగో స్వాతంత్ర్యపోరాటాన్ని, విముక్తి ఉద్యమాన్ని అమెరికన్ గూఢచారి దళాల సాయంతో రక్తపాతంలో ముంచటానికి కంకణం ధరించిన షోంబే ప్రధాని బనాడు. కాంగోలో అంతర్యుద్ధం మరింత తీవ్రమౌతుంది కాంగో సమైక్యత, స్వాతంత్రాలకే నేడు విఘాతం ఏర్పడ్డది.

కాంగో రాజకీయాలలో షోంబేపున, ప్రవేశం కాంగో అంతరంగిక శాంతి భద్రతలకు మాత్రమేగాక, భద్రతా సమితి నిర్ణయాలకు, ఐక్యరాజ్య సమితి నిర్ణయాలకు సైతం భంగకరమైనది కనుకనే ఈ సమస్యపై సోవియట్ ప్రభుత్వం తన తీవ్ర ఆందోళనను వ్యక్తంచేస్తూ బరాసకు పత్రం పంపింది

నాలుగేండ్లుగా కాంగోలో బరాస సేనలు నిర్వహించినపాత్ర విద్రోహి షోంబే ప్రధానిగా తిరిగి అధికారం స్వీకరించే పరిస్థితులను కల్పించిందంటే, ఆ పాత్ర ఎంత అప్రతిష్ఠాకరంగా నిర్వహించబడ్డదో స్పష్టమౌతూనే ఉన్నది.

మొత్తం బరాస, ముఖ్యంగా బరాస ప్రధానకార్యదర్శి యుథాంట్ ఇంతకాలంగా తాము కాంగోలో అవలంబిస్తున్న వైఖరిని, పునరాలోచించుకోవలసిన సమయం ఏర్పడ్డది,

మలేషియాకు కామన్వెల్తు దేశాల సహాయం కావాలట

లండన్ విమానాశ్రయంలో టుంకూ ప్రకటన

లండన్, జూలై 6

కామన్వెల్తు ప్రధాన మంత్రులసమావేశంలో పాల్గొనడానికి మలేషియా ప్రధానమంత్రి టుంకూ అబ్దుర్‌రహమాన్ నేడు ఉదయం లండన్ చేరుకున్నారు.

టుంకూ లండన్ విమానాశ్రయంలో మాట్లాడుతూ, ఇండోనేషియా నుండి వచ్చే కొత్త ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి తాను ఇతర కామన్వెల్తు ఎక్కువదేశాల సహాయం కోరగలనని చెప్పారు.

ఒక అత్యంత ప్రమాదకరమైన శత్రువును తాము ఎదుర్కొంటున్నట్లు, ఈ శత్రువుకు సోవియట్ రష్యా సహాయం చేస్తానని వాగ్దానం చేసినట్లు టుంకూ ఆరోపించారు స్వేచ్ఛా ప్రపంచంలో మానవ హక్కులు, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలనునమ్మే ప్రజానీకం తమపై పున సహాయపడడానికి ఉన్నదనిహామీ టుంకూ అన్నారు

నేడు కమ్యూనిస్టుల దాడి ప్రమాదాన్ని తాము అనుభవిస్తున్నట్లు అందువల్ల స్వేచ్ఛా ప్రపంచం తనకు సహాయ పడవలసి వుందని ఈ పోరాటంలో తాము విజయం పొందాలంటే బయటినుండి సహాయం అందాల్సి వుంటుందని టుంకూ చెప్పారు.

ప్రస్తుతం తమకు ఎక్కువ సైనిక దళాలు తక్షణ అవసరంలేదని, తక్షణం ఆర్థిక సహాయం, యుద్ధసామగ్రి ప్రత్యేకించి హెలికాప్టర్లు అవసరమని అన్నారు.

ఈ విషయంలో తమకు అడనంగా ఏమి సహాయం చేస్తారనే విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వంతో తాను సంప్రదిస్తానని, ఈ సంప్రదింపుల సమయంలో మారప్రాధ్యాన్యత సైనిక కమాండరు లండన్‌లో వుండే అవకాశం వుందని ఆయన చెప్పారు.

విశాలాంధ్రకు ప్రభుత్వ ప్రకటనలు

శాసనసభలో చర్చ

హైద్రాబాద్, జూలై 6

అదనపు కిస్తుమగురించి ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనను ప్రకటించటానికి విశాలాంధ్రపత్రిక అంగీకరించనందున, విశాలాంధ్రకు అధికార అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇవ్వడం ప్రభుత్వం నిలిపివేసినమాట వాస్తవమా అని ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడు శాసనసభలో ప్రశ్నించారు.

ఆ విధంగా జరిగి ఉంటుందని తానను కోవడం లేదనీ, అయినా యీ విషయం ఎరిలిస్తానని మంత్రి శ్రీ గురుమూర్తి తెలియజేశారు.

అదనపు భూమికిస్తు అందవారి వివరాల వాస్తవాల అడ్వర్‌టైజ్‌మెంటును 'విశాలాంధ్ర' పత్రిక ప్రకటించలేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా సమాచార శాఖ మంత్రి శ్రీ బిఎ గురుమూర్తి నేడు శాసనసభలో తెలియజేశారు.

ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీ నుండి "వాస్తవాలివి అన్న అడ్వర్‌టైజ్‌మెంటుకు పన్నెండువేల నూట యాభై అయిదు రూపాయలు ఖర్చు అయ్యిందన్నారు.

వాస్తవాలు అన్న ఆ ప్రకటనలోవిని నిజమైన వాస్తవాలేన అని శ్రీ తెన్నేటి ప్రశ్నించారు. కొన్ని తప్పులను తాను చూపించగలనన్నాడు.

వీలైనంతవరకు వాస్తవాలు ప్రకటించటానికి జాగ్రత్త తీసుకున్నామని శ్రీ గురుమూర్తి తెలియజేశారు

విశాలాంధ్ర పత్రికకు అడ్వర్‌టైజుమెంట్లు ఎందుకు యివ్వలేదని శ్రీ పిల్లలమర్రి ప్రశ్నించారు.

అడ్వర్‌టైజ్‌మెంటు ఫిబ్రవరి మూడవ తేదీన విశాలాంధ్ర పత్రికకు ఎంపిచ్చామనీ, ఆ అడ్వర్‌టైజ్ మెంటును ఆ పత్రిక ప్రకటించలేదని మంత్రి తెలియజేశారు.

రైలు పెట్టెల్లో నిద్రా సౌకర్యాలు

నాగపూరు, జూలై 6

ప్రస్తుత ప్రణాళిక ముగిసే నాటికి బ్రాడ్‌గేజ్ స్లీపర్ కోచులు 145, మీటర్ గేజ్ స్లీపర్ కోచులు మరో 150 నిర్మించబడతాయని, రైల్వేశాఖ, అందుకు కావలసిన సవరణలను తయారు చేసిందని తెలుస్తోంది.

జిల్లా పరిషత్తు బిల్లుపై శాసనసభలో చర్చ

హైదరాబాద్, జూలై 6

గ్రామ పంచాయతీల (సవరణ) బిల్లు, పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల (సవరణ) బిల్లుపైన నేడు శాసనసభలో ఉత్సాహపూరిత చర్చలు జరిగాయి

గ్రామ పంచాయతీ (సవరణ) బిల్లును ప్రాంతీయ కమిటీకి పంపిందటానికి సభవారు అనుమోదించారు.

పంచాయతీరాజ్ శాఖా మంత్రి డాక్టర్ ఎం. ఎన్ లక్ష్మీనరసయ్య గ్రామపంచాయతీ బిల్లును సభలో ప్రవేశ పెట్టినప్పుడు శ్రీ ఏ. రాజగోపాల్ నాయుడు (వ్య) హైకోర్టులో రిట్ పిటీషన్లు పెండింగులో ఉన్నందున యీ బిల్లుపై చర్చ జరపకూడదని అభ్యంతరం లేవదీశారు.

గ్రామ పంచాయతీ బిల్లును గురించి రిట్ పిటీషన్లు ఏమి లేవని మంత్రి వాదించగా ఉన్నాయని శ్రీ రాజగోపాల్ నాయుడు వాదించారు

బిల్లుకు సంబంధించిన రిట్ పిటీషన్లుఉన్నాయన్నదానికి ఆధారాలు చూపించండ మని సభాధ్యక్షులు కోరారు. పంచాయతీలను కలపటం విడదీయటం, పంటేవాటికి సంబంధించిన విషయాలు బిల్లులో ఉన్నాయన్న దానిని మంత్రి నిరాకరించారు హైకోర్టులో పెండింగులో ఉన్న అనేక కేసులను సభ్యులు ఉదహరించారు ఈ కేసుల వివరాల్లోకి తాను పోదలచుకోలేదని చెప్పి, అభ్యంతరాలను త్రోసి వేశారు.

శ్రీ తెన్నేటి: మనం స్వేచ్ఛగా వ్యవహరించవచ్చు. కోర్టు ముందు విచారణలో ఉన్న బిల్లుపై చర్చించవచ్చా కూడదా అనేది పరిశీలించాలి. న్యాయశాఖవారికి మనం దారి చూపించాలి. తద్వారా పొరపాట్లు జరగకుండా చూడవచ్చు.

అధ్యక్షులు: న్యాయశాఖవారు చీకట్లో తడుములాడుతూంటే, వారిని ఆ విధంగానే చేయనివ్వండి. కాని మనం చీకట్లో ఉన్నామని వారు భావిస్తున్నారు. (నవ్వు)

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు(సి.డి.యల్ ఎఫ్.) గారు బిల్లుపై చర్చ ను ప్రారంభిస్తూ. అల్లర్లు జరిగిన ప్రతిచోటా కమ్యూనిస్టులు ఉన్నారను కోవటం పొరపాటనీ, విజయవాడలోని సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సు ఎన్నికలలో శ్రీ శ. ఎస్. రాజు ముఠాకు, శ్రీ దలపతిరావు ముఠాకు మధ్య జరిగిన తగాదాకు, కమ్యూనిస్టులు బాధ్యులని చెప్పటానికి ఎవరూ సాహసించలేరని చెప్పారు.

పంచాయతీ ఎన్నికలలో పాత ఓటర్ల జాబితాలను ఉపయోగించారని శ్రీ రాజగోపాల్ నాయుడు అన్నారు.

పంచాయతీ ఎన్నికలు పూర్తికావటంతోనే, విశాలాంధ్ర ఏర్పడినప్పుడు ప్రారంభించి, అలా విభజింపబడిన పంచాయతీలలో ఎన్నికలు జరపగలమని పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా డాక్టర్ చెన్నారెడ్డి చేసిన వాగ్దానాన్ని డాక్టర్ లక్ష్మీనరసయ్యకు శ్రీ ఏ. వెంకటేశ్వరరావు గుర్తుచేశారు

కోహీరులో మరి నాలుగు గ్రామాలను కలిపినప్పటికీ, దానిని మునిసిపాలిటీగా ప్రకటించలేదని శ్రీ వంకా సత్యనారాయణ (సి.డి.ఎఫ్.) అన్నారు

ఈ బిల్లును చర్చించటం ద్వారా హైకోర్టును కించపరుస్తున్నారని శ్రీ వావిలాల అన్నారు.

చర్చకు శ్రీ లక్ష్మీనరసయ్య సమాధానం యిస్తూ ఎన్నికల కార్యక్రమం రూపొందించే టప్పుడు, కొన్ని అనుమానాలు వచ్చాయనీ, అందువలనే అర్థినెన్సు జారీచేయవలసివచ్చిందనీ చెప్పారు

ప్రతిపక్ష అభ్యర్థి నామినేషన్ రద్దుఅయిన ఎక్కడో తగిన చర్యతీసుకుంటానని వాగ్దానం చేశారు.

పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల సవరణ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు శ్రీ వావిలాల అభ్యంతరాన్ని లేవదీశారు. సభవారు అనుమతించిన బిల్లుకు, నేడు ప్రకటించిన బిల్లుకు చాలా తేడాఉందన్నారు.

బిల్లు ఆశయాల ప్రకటన సరిగాలేదనీ, సభ అనుమతి పొందిన తరువాత, గెజెట్‌లో పడేముందు ఒక వాక్యం తొలగించాలని శ్రీ తెన్నేటి అన్నారు.

డెప్యుటీయరి అధికారాలకు సంబంధించిన 263 నిబంధనను చూడవలసిందిగా ఉపాధ్యక్షులు సూచించగా, దీనికి ఆ నిబంధన వర్తించదని శ్రీ వావిలాల అన్నారు

సభవారు ఆమోదించిన సూచనాదానం ఎవరైనా మార్చే అవకాశం ఉన్నదా అని శ్రీ గౌరు లచ్చన్న (స్వ) ప్రశ్నించారు

సభ్యులకు మార్పుచేసే అధికారం ఉందని ఉపాధ్యక్షులు అన్నారు.

బిల్లును ప్రవేశపెట్టటానికి సభానుమతి కోరాలని ప్రభుత్వాన్ని అధ్యక్షులు కోరిన తరువాత, అది దాదాపు 'మరొక వ్యక్తిధార్య' అవుతుందనీ, అమెను ఎవరూ తాకకూడదనీ తమవిది నిర్వహణలోని వలమైనారని నిర్ధారణకు రాకతప్పదు

* ఉపమంత్రిసుదీర్ఘమైనప్రకటనలోఆయన శ్రీషా 'ఆరోపిత' 'అంశాలు చెప్పనేలేదని ఖండితంగాప్రకటించ లేకపోయాడు అసలుప్రసంగం వికృతభావ్యం చెప్పారనీ, అసలు ప్రసంగం "ధోరణి' పేరని యేమోచెప్పి, పదగుంఠన చాటున అసలు సమస్యను దాటవేశారు, అంతేగాని శ్రీ షా, ఆ విధంగా మాట్లాడనేలేదని ఖండితంగా చెప్పలేకపోయాడు.

ఉపమంత్రి ప్రకటన యెవ్వర్నీ సంతృప్తి పరచజాలదు, శ్రీ షా అమెరికాలో చాలా నజావుగా వ్యవహరించారని ఉపమంత్రి దేశ ప్రజలకు నచ్చ జెప్పజూస్తున్నారు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం అలా నమ్మడానికి ఆస్కారం కొత్తగాలేదు

ఈనాడు కేవలం వట్టి చేతులతోనే వుండిపోతున్న కార్మికులకూ వ్యవసాయదారులకూ, అధికోత్పత్తి సాధించడంద్వారా, అందులో కొంతభాగమైనా చెందేలా చూడాలి దేశీయ ఆర్థిక సంబంధాలలో కాంతిని కాపాడాలంటే యిది తప్పనిసరి' అంటూ ఆయన సోషలిజాన్ని నిర్వచించినట్లు ప్రెస్‌ట్రస్టు తెలిసింది మనదేశం స్వీకరించిన సోషలిస్టు లక్ష్యాన్ని యింత వికృతంగా నిర్వచించే మంత్రికి తక్షణం ఇద్వాసన చెప్పడం తప్ప మరో మార్గం ఉండజాలదు.

శ్రీ షా సోషలిజానికి అపురూపమైన వజ్రపు తునకలాంటి మరో అపురూప నిర్వచనంగూడా యిచ్చినట్లు ఆ వార్తాసంస్థ తెలియజేసింది

"పెట్టుబడిదారీ వర్గానికి క్రామిక వ్యవసాయదారుల మధ్య కాంతి- సోషలిజం అంటే యిదే" నని ఆయన చెప్పారు, సోషలిస్టు లక్ష్యాన్ని యింత అపభ్రంశంగా నిర్వచించగల్గిన ప్రబుద్ధుడైన మంత్రికి ఉచితమయిన సత్కారం జరిగి తీరాలి

శ్రీ షా "నెహ్రూ తటస్థ సోషలిస్టు విధానాలు కొనసాగుతాయని గట్టిగా నొక్కి చెప్పారని గూడా ఉపమంత్రి చెబుతున్నారు

పండిట్జీ సోషలిజానికి యీ మహాశయుడిచ్చే నిర్వచనాలూ, వాటి ఆధారంపై భవిష్యత్ విధానాలూ వుంటాయని దీనంతటి సారాంశమైతే దేశ ప్రజలు యిక క్షణమాత్రం సావధానంగా వుండటం కుదరని పని నెహ్రూ వ్యతిరేక విధానాలకు, అలాంటిభావాలకు అన్నింటికి 'నెహ్రూ ముద్ర' తగిలించి యీ ప్రబుద్ధుడు చలామణి చేయజూస్తున్నాడని చెప్పక తప్పదు.

ఇదంతా చాలా రోతగావుంది భారత ప్రభుత్వం దానిపై దర్యాప్తు జరిపించాలి భారత ప్రజలకు జవాబుదారీ వహించి తీరాలి

(న్యూఏజ్ జూలై 5)

అధికార భాషా సమస్య

శ్రీ అన్నాదురై ప్రసంగం

వెల్లూరు, జూలై 7

హిందీ మాట్లాడని వారిపై హిందీని రుద్దటం వ్యతిరేకిస్తూ, దానిని ఉపసంహరించుకోవాలని కోరుతూ, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానంచేసి కేంద్రప్రభుత్వానికి పంపించినట్లయితే 1967 లో జరగబోయే సాధారణ ఎన్నికలలో తమపార్టీ పోటీ మానుకుంటుందని ద్రవిడ మున్నేట్రకజగం నాయకుడు శ్రీ సి ఎన్. అన్నాదురై ప్రకటించారు.

గత ఆదివారంనాడు ఇరవుట ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, పద్నాలుగు భాషలూ అధికార భాషలుగా గుర్తించాలనే తమ పార్టీ విధానాన్ని పునరుద్ఘాటించారు.

పరిపాలన అవసరాలకు హిందీ జాతీయ భాషగా ఉండాలనే ప్రభుత్వ వాదన యిక ముందు చెల్లదన్నారు తన వాదనకు శ్రీ కామరాజ్ సాక్ష్యమన్నారు హిందీగానీ ఇంగ్లీషుగాని తడబడక, ప్రాయటం రాని కాంగ్రెస్ అధ్యక్షులు, తమిళంమాత్రం వచ్చిన వ్యక్తి అఖిలభారత స్థాయిలో దేశ వ్యవహారాలను నేడు చూస్తున్నారన్నారు.

17 సంవత్సరాలపాటు అధికారంలో కొనసాగిన కాంగ్రెసును గద్దె దింపడానికే, సిద్ధాంత భేదాలు ఉన్నప్పటికీ తన పార్టీ స్వతంత్ర పార్టీ, ముస్లీంలీగులతో పొత్తు పెట్టుకున్నదన్నారు.

తమిళ నాడులో కాంగ్రెసును వ్యతిరేకించిన వారిలో తాను మొదటి వాడినవీ, తన లక్ష్యాలు సాధించేవరకు తాను వ్యతిరేకిస్తూ ఉంటానని కూడా శ్రీ అన్నాదురై చెప్పారు.

అధికార భాషా సమస్య విషయంలోనే కాకుండా అనేక సంవత్సరాలపాటు అధికారం ఒకే పార్టీ చేతిలో ఉండటానికి కూడా తమ పార్టీ వ్యతిరేకమన్నారు. పైగా కాంగ్రెస్ అనేక పాపాలు చేసిందన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారన్నారు,

అధ్యక్షులకి మార్చే అధికారంలేదని ఎక్కడా వ్రాసిలేదని ఉపాధ్యక్షులు అన్నారు,

మానవుడు ద్విపాది అని ఎక్కడా వ్రాసిపెట్టలేదని శ్రీ తెన్నేటి పేర్కొన్నాడు.

మార్పు చేయమని అధ్యక్షులు ఆదేశం యిచ్చారని ఉపాధ్యక్షులు ప్రకటించారు

అభ్యంతరాంపై చర్చ జరుగుతున్నందున మార్పుకు కారణాలను చెప్పవలసిన అవసరం కలగలేదని న్యాయశాఖా మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అన్నారు.

ఈ దశలో శ్రీ వి సుబ్బారెడ్డి అధ్యక్షస్థానం అలంకరించారు బిల్లును రూపొందించినవారే. మార్పుకై తనను కలుసుకున్నారనీ, మార్పు అవసరమని తానుకూడా భావించటంవలన, అదేగాన్ని యిచ్చానన్నారు, ఆ విధంగా మార్చే అధికారం తనకున్నదని భావించినందువలననే అందుకు అంగీకరించానని సభ్యుల హక్కులను ఉల్లంఘించానని ఎవరైనా భావించినట్లయితే, తన ఉద్దేశ్యం అదికాదని చెప్పదలచానని. యీ విషయంలో నిబంధనలు కూడా నిర్దిష్టంగా లేవని అధ్యక్షులు వివరించారు.

ఈమార్పు పరిధంగా బిల్లు స్వభావమే మారిపోయిందని సభ్యులు యింకా భావించినట్లయితే, సవరణలకు నోటీసు యివ్వవచ్చునని అధ్యక్షులు సూచించారు

లక్ష్యాలు బిల్లులో భాగం కానందున, సవరింద వీలులేదని శ్రీ తెన్నేటి అన్నారు.

చర్చ ముగియకుండానే సభ రేపు ఉదయానికి వాయిదా పడింది.

ప్రజా సమస్యలపట్ల ప్రభుత్వ ఉపేక్ష

శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై చర్చను ముగిస్తూ శ్రీ పిల్లలమర్రి విమర్శ

హైద్రాబాద్, జూలై 5

గోదావరి అనకట్టకు నీటిని నిల్వచేసే ప్రమాదస్థితి, విశాఖపట్నంలో కేంద్రం నెలకొల్పుతున్న ఉక్కు మిల్లు, యింకొక ప్రదేశానికి తరలిస్తారన్న విషయం గవర్నరు ప్రసంగంలో ప్రస్తావించకపోడంచూస్తే, ప్రభుత్వం ఏ మాత్రం సమర్థన దృష్టిలేకుండా, కేవలం ఆత్మసంతృప్తితో వ్యవహరిస్తూ ప్రజాసమస్యపట్ల ప్రజలయిబ్బందులపట్ల నిర్లక్ష్యంవహిస్తూ ప్రజలలో ఉదాసీనత కలిగించాలని భావిస్తున్నట్లు తోస్తున్నదని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మొన్న, ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు, గవర్నరు ప్రసంగంపై చర్చను ముగిస్తూ విమర్శించారు.

(శ్రీ వెంకటేశ్వర్లు ఉపన్యాసం లోగడ ప్రస్తుతంగా ఇచ్చాం—సం.)

శాసనసభ ప్రతిపక్ష నాయకుడుగా, మొట్టమొదటి సారిగా, శ్రీ పిల్లలమర్రి ఉపన్యసిస్తూ ప్రభుత్వం సోవలిజం తమ విధానం అని నోటిమాటతో అంటున్నా, ఆచరణలో భూస్వాముల కనుకూల విధానమును అనుసరిస్తున్నది అని ఎత్తిచూపారు.

బెటర్ మెంటులేవీ, రైతులు ముందుగా చెల్లించినా, చెల్లించక పోయినా, గోదావరి అనకట్టకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకమునుపే ప్రభుత్వం గోదావరిపై బ్యారేజి కట్టవలసిన బాధ్యతవుందని అన్నాడు గోదావరి మీద బ్యారేజి ఆంధ్ర ప్రజలకోసమనో, గోదావరి జిల్లా, రైతులను ఉద్ధరించడానికో కాదని గోదావరి అనకట్టను ప్రమాదం సంభవిస్తే యావద్భారతదేశం తీరని నష్టంపొందుతుందని కృష్ణ అనకట్టకు కలిగినలాంటి ప్రమాదం రాకుండా వెంటనే ప్రభుత్వం పూనుకొని కేంద్రంపై తగిన వత్తిడి తెచ్చి, బ్యారేజీ నిర్మాణానికి పూనుకోవాలని హెచ్చరించారు.

విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారం విషయమై ప్రస్తావించకపోవడంచూస్తే, ఆ కర్మాగారం అక్కడ లేకుండా వేరేచోట నిర్మాణానికి మంతనాలు సాగుతున్నాయన్న అనుమానాలు దృఢపడుతున్నాయని ప్రభుత్వానికికూడా, అది విశాఖపట్టణంలో నెలకొల్పబడుతుందన్న నమ్మకం ఉన్నట్లు కనబడదని అన్నారు.

ఇదివరకు ఎస్టిమేట్లు కమిటీ సూచించినట్లు, అల్విన్ మెటల్ వర్క్సు, ఒప్పందం 1965 లో పునరాలోచనానికి వచ్చేస్తారు, ప్రభుత్వం తిరిగి తమ స్వాధీనం చేసుకోవానికి యిప్పటినుంచి ప్రయత్నాలు చెయ్యాలన్నారు. అప్పుడు హైద్రాబాదు ప్రభుత్వం అల్విన్ మెటల్‌వర్క్సు, నిర్వాహకులకి ఒప్పజెప్పడం, అందరు అన్ని పక్షాల వారు గర్హించారని, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగావున్న శ్రీ సంజీవరెడ్డిగారు కూడా, ఆ నిర్ణయంవల్ల సంతృప్తి వెలిబుచ్చలేదని, దానిని తిరిగి స్వాధీన పరచుకోవానికి సత్వర చర్యలు గైకోవాలని, హెచ్చరించారు.

గవర్నరు ప్రసంగంలో అదనపు భూమికిస్తు గురించిగాని, బంజర్ల పంపకం గురించిగాని ప్రస్తావించక పోవడం చాలా గర్హనీయమన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం 4 కోట్ల 80 లక్షలకంటేహెచ్చుగాని ఈ అదనపుకిస్తుద్వారా ఆదాయంవుంటే ఆ అదనపు కిస్తును రద్దు చేస్తామని హామీ యిచ్చారని, కాని ప్రభుత్వ లెక్కలవల్ల ఈ అదనపుకిస్తు, సెస్సుల మూలకంగా 6 కోట్ల 5 లక్షలరూపాయలు వసూలు అయినట్లుతేలుతున్నదని, 4 కో 80 లక్షలు మించి అదనంగా ఉన్నదాన్ని మాఫీ చేసి దానికి అవసరమైనసవరణ తేవలసిందనికోరారు అలాగే అవకతవకలు నిర్మూలిస్తామన్న హామీ మేరకు కూడా సవరణలు తేవడం అవసరమన్నారు

పెద్ద పెద్ద భూస్వాములు వందల కొలది ఎకరాల బంజర్లు ఆక్రమించుకున్నా, వారిని తొలగిందడానికి, ప్రభుత్వానికి సాధ్యం కావడం లేదని, కాని, కుంటో నెంటో బంజరు సాగుచేసుకుంటున్న వ్యవసాయ కూలీలమీద 150 రూ వరకు సెనార్టీ వేస్తున్నారని, దానిని గురించి నిర్మాదులేస్తే, 5 దెబ్బలుకన్న తక్కువ తగ్గిందడానికి కలెక్టరుకు అధికారం లేదని అనడం చాలా కోడసీయమని అన్నారు. ఈ అధికారాలువిరోసం ఉపయోగపడుతున్నాయో ఈ ఒక్క ఉదాహరణ తేటతెల్లం చేస్తున్నదని, ప్రభుత్వంలో భూస్వాముల ప్రాబల్యం పేరుకు పోయిందని అన్నాడు. వందల ఎకరాల బంజర్లను ఆక్రమించుకొన్న భూస్వాములను, వాటినుండి తొలగించి, వాటిని, వ్యవసాయ కూలీలకు పంచియిస్తారా లేదా అని ప్రభుత్వాన్ని శ్రీ పిల్లలమర్రి సూటిగా ప్రశ్నించారు.

అనంతపురంలోను, విజయవాడలోను, అదనపు కిస్తుకు వ్యతిరేకంగా జరిగిన సత్యాగ్రహంలో అరెస్టుకాబడిన ఆ నేతలందియింకా విడుదల చేయబడకుండా, జైళ్ళలో మగ్గుతున్నారని,వారిని వెంటనే విడుదలచేయాలన్నారు జాలీలు చేసిన వాళ్ళుకూడా, పోలీసు కాలో పాతుకుపోయిన అవినీతి మూలకంగా తప్పించుకు పోగలుగుతున్నారని, వారు పెద్దవాళ్ళయితే, వారిమీద ఎలాంటి కేసులు వుండవని, అందుచేత సత్యాగ్రహంలో అరెస్టు చేయబడిన ఈ పామాన్యులను విడిచిపెట్టడం, వారిమీద కేసులు ఉపసంహరించుకోవడం ఎంతేనా సముచితమని శ్రీ పిల్లలమర్రి అన్నారు.

ఫారెస్టు బంజర్లుకాని వేల ఎకరాలు, కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట, మైలవరం ప్రాంతంలో వున్నాయని యిని రిజర్వు ఫారెస్టులు కావని కేవలం చిన్నచిన్న మొక్కలుమాత్రం మొలుస్తూ 'ఇ' క్యాటగిరి క్రిందకువచ్చే భూములు కాబట్టి వాటిని పంచవచ్చునని రాజగోపాలదొరిగారు ఆ మధ్యదానులో ముఖ్యమంత్రిగా వున్నప్పుడే ఆలోచించారని, తరువాత ఒకమాటు శ్రీ సంజీవరెడ్డిగారుకూడా, యిని పంచే వీలేపోతుందన్న అభిప్రాయం వెలిబుచ్చారని, పంచనివి యివి వ్యవసాయ కూలీలకు, పేదలకు పంచాలని, శ్రీ వెంకటేశ్వర్లు డిమాండు చేశారు.

భూస్వామ్య విధానాన్నిను, నిర్మూలి

కాంగో ప్రధానిగా విద్రోహి షోంబే

దుష్టగ్రహ కూటమికి అధికారం కట్టబెట్టేందుకు యత్నం

లియోపాల్డ్‌విల్లే, జూలై 6

కాంగో నూతన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టవలసినదిగా విద్రోహి షోంబేను నేడు కసావుబు వర్గీంవారు కోరారు.

కాటంగా అధ్యక్షుడినంటూ గతంలో తనను తానై వ్యవహరించిన విద్రోహి షోంబే తనకు కాంగోరుల్లో ప్రజాదరణ ఉందని ప్రకటించుకొన్న వ్యక్తి. కాంగో నూతన ప్రధాన మంత్రిగా తనను అధ్యక్షుడు కసవుబు ఎన్నికచేసిన విషయాన్ని షోంబే నేడొక పత్రికా సమావేశంలో ప్రకటిస్తూ తన ప్రభుత్వం కష్టపడి పనిచేసేదని చెప్పుకొన్నాడు.

షోంబే వయస్సు 44 సంవత్సరాలు.

ప్రస్తుతం రెండు వారాలపాటు కాంగో అంతటా జనవాక్య సేకరణ జరుగుతున్న నూతన రాజ్యాంగం క్రింద ఏర్పాటయ్యే శాశ్వతిక ప్రభుత్వానికి షోంబే నాయకత్వం వహిస్తాడట.

జనవాక్య సేకరణ వచ్చే శనివారంతో ముగుస్తుంది. నూతనంగా ఎన్నికలు జరిగేసమయంలో అదు నుండి తొమ్మిది నెలల మధ్యకాలంలో ఈ శాశ్వతిక ప్రభుత్వం పరిపాలించడానికి ఉద్దేశింపబడిన ఈ చర్యను తప్పనిసరిగా ఆమోదిస్తుందని భావిస్తున్నారు.

నూతనంగా ఎన్నికలు జరిగేంతవరకూ ప్రస్తుత మంత్రివర్గం అధికారంలో వుంటుంది.

షోంబే నిన్న ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, తాను తలుచుకుంటే 24 గంటలలోనే కాంగో దేశానికి ప్రధానమంత్రిని కాగలనని చెప్పుకొన్నారు.

నేడు ఉదయం కసవుబు షోంబేల మధ్య జరిగిన సమావేశంలో నూతన ప్రధానిగా షోంబే పేరును కసవుబు సూచించారు.

ఐక్యరాజ్యసమితి సేనలు కాంగోనుండి నిష్క్రమించిన వేరువోజ్లోనే విద్రోహి షోంబే తిరిగి కాంగో రాజకీయ రంగంలో దాపు దించారు.

కాంగోకు తిరిగి రావలసినదిగా షోంబేను ప్రస్తుత ప్రధాని అదౌలా ఆహ్వానించారు ప్రధాన మంత్రి పదవి నిమయంలో చివరి నిమిషంలో షోంబే అదౌలాకు నెత్తిన చేయిపెట్టారు.

పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ

సంయుక్త సోషలిస్టుపార్టీలో విలీనానికి నిర్ణయం

బొంబాయి, జూలై 6

సంయుక్త సోషలిస్టు పార్టీలో పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీని విలీనం చేయడానికి పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ కేంద్రకమిటీ నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని సెప్టెంబరులో జరిగే పార్టీ జనరల్ బాడీ ముందు పెడతారు.

పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ కేంద్ర కమిటీ నేటి ఉదయం ఢిల్లీలో సమావేశమై ఈ నిర్ణయం చేసింది.

నిజంధనావళి, కార్యక్రమం, ఎన్నికల ప్రణాళిక మున్నగు వివరాలను రూపొందించడానికి సంయుక్త సోషలిస్టు పార్టీతో సహకరించేందుకు ఈ సమావేశం నలుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది

ప్రదానంగా మహారాష్ట్రకే పరిమితమైన పెజంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ 1948 లో యేర్పడబడింది.

మహారాష్ట్ర సాధనకోసం కమ్యూనిస్టు పార్టీతో సహా ఏర్పాటు చేసిన సంయుక్త మహారాష్ట్ర సమితిలోకూడా ఈ పార్టీ ప్రాతినిధ్యం వహించింది.

ఆసియా-ఆఫ్రికాల శాస్త్రజ్ఞులమధ్య సహకారం

న్యూఢిల్లీ, జూలై 5

ఆఫ్రికా, అమెరిక, ఆసియా, ఆస్ట్రేలియా దేశాలలో ఈమధ్య భారతీయ శాస్త్రజ్ఞులు పర్యటించి కొన్ని సూచనలు చేసినవి ఫలితంగా ఆఫ్రికా ఆసియా దేశాలలోని శాస్త్రజ్ఞులకు మధ్యసన్నిహితసహకారం నీర్పడుతుంది.

ఈ లక్ష్యానికై శాస్త్రపరిశోధన సమితి ఆధ్వర్యాన ఒక ప్రత్యేక కమిటీ ఏర్పడబడ్డు

ఈ సంవత్సరంలో ఈ నెలలో జరుగబోయే రిలీ గోష్ఠికి భారతదేశం ప్రత్యేక ప్రాముఖ్యత నిస్తుంది.

విజయవాడ ఘటనల సందర్భంలో మరో ముగ్గురిపై కేసు

విజయవాడ, జూలై 6

విజయవాడ ఘటనలసందర్భంలో నేరుమల్లి ముగ్గురిపై ఛార్జిషీటు దాఖలుచేశారు. దీనితో ఇప్పటికి మొత్తం 15 మందిపై కేసు పెట్టాడు ఇందులో 9 మందిని అప్పటే సెషన్స్ కోర్టు విచారణకు పంపారు.

ముగ్గురు పేర్లు మహమ్మద్ దస్తగిరి, బోయ రాములు, ఉప్పాడ అప్పాయమ్మగార్లు మహిళాపురం ఘటనలకు వీరికి సంబంధం ఉందని కేసులో ఆరోపించారు.

బొగ్గుగని పనివారి కుటుంబాలకు వైద్య సౌకర్యం

న్యూఢిల్లీ, జూలై

బొగ్గుగనులలో పనిచేసే కార్మికుల కుటుంబాలకు వైద్యసౌకర్యం విస్తరింపజేయడానికి కేంద్రం నిర్ణయించింది. ఇందువలన కార్మికుల తల్లిదండ్రులకుకూడా ఉచిత వైద్య సౌకర్యం కలుగుతుంది.

ఐరాస శాశ్వత సైనికదళం

ఏర్పరచాలని సోవియట్ ప్రతిపాదన

టోకియో, జూలై 6

ఐక్యరాజ్యసమితి సమర్థవంతంగా పనిచేయడానికి ఐరాస శాశ్వత సైనిక దళాన్ని ఏర్పాటు చేయాలని సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను నేడు సోవియట్ యూనియన్ జపాన్‌కు అందజేసింది.

ఈ ప్రతిపాదనను ఐరాస సభ్య దేశాలన్నింటికి సోవియట్ పంపుతూవుంది

ఈ ప్రతిపాదనను జపాన్‌లోని సోవియట్ రాయబారి అనలోలి రోజనోవ్ జపాన్ విదేశాంగ ఉపమంత్రి టాకియో ఓకాకు నే దిక్కడ అందజేశారని జపాన్ వార్తా సంస్థ తెలియజేసింది.

ఈ ప్రతిపాదనను జపాన్ ప్రభుత్వం తొలుతగా పరిశీలిస్తుందని ఓకా చెప్పారు.

భద్రతామండలి శాశ్వత సభ్యులైన సోవియట్ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా అదుదేశాలు ఈ శాశ్వత ఐరాస సైనికదళంలో చేరకుండా ఉండడం మంచిదని సోవియట్ రాయబారి రోజనోవ్ చెప్పారు.

సంబల్‌పూర్‌లో అధికవర్షాలు

సంబల్‌పూర్, జూలై 5

సంబల్‌పూర్ ప్రాంతంలో నేటి ఉదయం 8 గంటల సమయానికి గడచిన 14 గంటల లోను 30.8 సెంటి మీటర్లవర్షం పడింది ఇందువల్ల రైళ్ళ రాకపోకలకు టెలిఫోన్ ప్రసారాలకు చాలా అంతరాయం కల్గింది.

ఆత్మకూరు తాలూకా గంగంపల్లిలో అగ్ని ప్రమాదం

నెల్లూరు, జూలై 6

నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకా గంగంపల్లి గ్రామంలో గత శనివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి 80 ఇళ్ళు, 7 గడ్డివాములు, రు 4 వేలు కిమ్మతుచేసే ధాన్యం నష్టపడ్డాయి. మూడు ఎద్దులు, కొన్ని కోళ్ళు కూడా కాలిపోయాయి. మంటలు ఆర్పి ఒక వ్యక్తి గాయపడ్డాడు.

కీ. శే. నెహ్రూ స్మారకార్థం మాస్కోలో చిత్రకళా ప్రదర్శన

మాస్కో, జూలై 5

ప్రాచ్య దేశాల కళల మ్యూజియం వారు కీ. శే. నెహ్రూ స్మారకార్థం గత వారంలో యిచ్చిన భారతదేశ పునర్నిర్మాణం గురించి ప్రముఖ సోవియట్ చిత్రకారులు గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భారతీయ కళాకారులు గీసిన చిత్రాలను కూడా అక్కడ ప్రదర్శించారు.

ప్రదర్శన కాలంలో మొత్తం నూటయాభై చిత్రాలను ప్రదర్శించారు.

పురాతన, ఆధునాతన, భారతీయ జీవితాన్ని వివిధ పద్ధతులలో చిత్రించారు. చుయికోవ్, పొనమరేవ్, జపరేవ్, అ ప్లాంకియా మొదలయినవారి చిత్రాలు యీప్రదర్శనలో ఉన్నాయి

నెహ్రూ వ్రాసిన గ్రంథాలకు రవ్వన్ అనువాదాల గ్రంథాలనుకూడా యీ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. 'భారత దేశ దర్శనం" "ఆత్మకథ", ఇటీవల ప్రచురించిన ప్రసంగాలలోని ముఖ్యభాగాలు ఈ అనువాదాల్లోఉన్నాయి.

సాంస్కృతిక కాబినెట్ మంత్రి ఫ్యోట్‌కోవ్ యీ ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవంచేస్తూ కీ శే నెహ్రూ గొప్ప రాజ్యాంగ వేత్తనీ సోవియట్ యూనియన్ మిత్రుడనీ, సోవియట్ ప్రజలు ఆయనంటే ఎంతో గౌరవిస్తారనీ, ప్రేమిస్తారనీ తెలియజేశారు.

భారత - సోవియట్ సంబంధాలపైనా

సరిహద్దు పాక్ సైనికుల కాల్పులు

జమ్మూ, జూలై 6

జమ్మూలోని మెందార్ ప్రాంతంలో ఈనెల నాలుగవతేదీన పాకిస్తాన్ సైనికులు హఠాత్తుగా కాల్పులు జరిపి, ముగ్గురు భారతీయ సైనికులను గాయపరిచారని నేడిక్కడికి అధికారయుతంగా అందిన వార్త మానంబట్టి తెలుస్తూవుంది.

భిలాయ్ విస్తరణకు సోవియట్ సహాయం

ఒప్పందంపై ఢిల్లీలో ఉభయ ప్రభుత్వ ప్రతినిధుల సంతకాలు

న్యూఢిల్లీ, జూలై 6

భిలాయ్ ఉక్కు కర్మాగార విస్తరణ పథకానికి సోవియట్ సహాయం ఒప్పందంపై నేడుఢిల్లీలో ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు సంతకాలు చేశారు.

ఈ కర్మాగారాన్ని అదనంగా విస్తరింపచేసేందుకుగాను 6వ బ్లాస్టు ఫర్నేసు నిర్మాణానికి ఈ సహాయం ఉద్దేశింపబడింది

భారత ప్రభుత్వం తరపున కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ అదనపు సెక్రెటరీ శ్రీ సి గోవిందన్ నాయర్, సోవియట్ ప్రభుత్వం తరపున భారత దేశంలోని సోవియట్ రాయబార కార్యాలయ ఆర్థిక వ్యవహారాల ప్రతినిధి నికోలేయనోవ్‌లు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ బ్లాస్టు ఫర్నేసు నిర్మాణంలో, అవసరమైన ప్రధాన యంత్రసామగ్రి సప్లయి, సాంకేతిక సహాయం. బొగ్గు బట్టీలను, 1961 సెప్టెంబరులో జరిగిన భారత సోవియట్ సహాయ ఒప్పందంక్రింద సోవియట్ సంస్థలు భారత దేశానికి అందజేస్తాయి.

ఈ ఫర్నేసు నిర్మాణానికి అవసరమైన కొంత సామాగ్రిని రాంచీలోని భారీ యంత్ర పరికరాల నిర్మాణ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తుంది. వీటికి కావలసిన విడిభాగాలను సోవియట్ సప్లయి చేస్తుంది.

సంవత్సరానికి పదింకల టన్నుల ఉక్కు కడ్డీల ఉత్పాదక శక్తిగల భిలాయి ఉక్కు ఫ్యాక్టరీలో ప్రస్తుతం మూడు బ్లాస్ట్ ఫర్నేసులు మాత్రమే పనిచేస్తున్నాయి మరో రెండు బ్లాస్ట్ ఫర్నేసులు నిర్మాణంలో వున్నాయి. వైశాల్యం తలకు 1719 చదపు మీటర్లు ఉంటుంది. వీటి నిర్మాణం పూర్తికావడంతో మూడవ ప్రణాళికాంతానికి ఈ కర్మాగారం ప్రతి సంవత్సరము ఇరవైలక్షల 60 వేల టన్నుల ఉక్కు కడ్డీలను ఉత్పత్తిచేస్తుంది.

1719 చదపు మీటర్ల వైశాల్యంగల 6 వ బ్లాస్ట్ ఫర్నేస్ పొండీ ఇనుము ఉత్పత్తికి ఉద్దేశింపబడింది, అంతేగాకుండా ఈ ఫర్నేసు దేశంలోని దుక్కుఇనుము అవసరాలనుకూడా కొంత మేరకు తీర్చగలదు

ప్రధాని శాస్త్రికి అయూబ్ ఖాన్ లేఖ

న్యూఢిల్లీ, జూలై 6

భారత ప్రధాన మంత్రిని త్వరలో నే కలుసుకొనే అవకాశం కొరకు ఎదురు చూస్తున్నానని తెలుపుతూ పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి ఒక లేఖ పంపారు.

ఈ విషయాన్ని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం సందర్భంలో లండన్‌లో శ్రీ శాస్త్రిని కలుసుకోలేక పోతున్నందుకు అయూబ్‌ఖాన్ ఈలేఖలో విచారాన్ని వ్యక్తం చేశారు.

కామన్వెల్తు ప్రధానమంత్రుల సభలో భారత ప్రతినిధులుగా పాల్గొనే విమిత్తం శ్రీమతి ఇందిరాగాంధితోసహా నేడు లండన్ బయలుదేరి వెళుతున్న ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ప్రధాని శాస్త్రి నుండి అయూబ్‌ఖానుకు ఒక లేఖను కొనిపోతున్నాడన్న వార్తను విదేశాంగమంత్రిత్వశాఖ ప్రతినిధి ధృవపరిచారు.

అయూబ్‌ఖాన్ భారత పర్యటన ఆహ్వానాన్ని శ్రీ శాస్త్రి పొడిగించినట్లు గత నెలలో వ్రాశారు.

మైసూరు రాష్ట్రంలో ఆహార పరిస్థితి

రాష్ట్ర మంత్రులతో కేంద్ర ఆహార మంత్రి చర్చలు

బెంగుళూరు జూలై 6

కేంద్ర ఎరువుల ఆహార శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడకు వచ్చి ముఖ్యమంత్రి, తదితర మంత్రులతోనూ, మైసూరు ప్రభుత్వంలోని ఆహార శాఖోద్యోగులతోనూ సంభాషించారు. రాష్ట్రంలో ఆహార, అనావృష్టి పరిస్థితులు చర్చింపబడ్డాయి

నేటి చర్చలు రెండు గంటల కాలం జరిగాయి. ఆహారోత్పత్తిని పెంచే పథకాలమీద, చేనులు, కోళ్ళు, పశువు, హరగాయలు మొదలయిన సహాయకాహారాలను పెంచే వారికి ధనరూపంలో బహుమతు లివ్వడం గురించీ చర్చించారు.

సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ రాష్ట్రప్రభుత్వానికి ప్రభుత్వానికి ఆర్థికంఅయినప్పటికీ తోస్తున్నదనీ, రాష్ట్రానికి కావలసిన ఆహార పదార్థాలను కేంద్రం సంపగలదనే భావిస్తున్నామనీ ఆయన చెప్పారు.

ఈ చర్చలు రేపుకూడా సాగుతాయి.

సవరణ

వచ్చే జనవరి తర్వాతకూడా ఇంగ్లీషుభాషే అధికార భాషగా ఉండటానికి అనుమతించే అధికార భాషా సవరణ బిల్లును కొనసాగనివలో ప్రవేశపెట్టింది ముఖ్యమంత్రి అని 7 వ తేదీ విశాలాంధ్రలో పొరపాటున ప్రకటించబడింది బిల్లును ప్రవేశపెట్టింది న్యాయశాఖామంత్రి. ఈ పొరపాటుకు చింతిస్తున్నాము.

సం॥

పంజాబు పరిపాలనా వ్యవస్థలో మార్పులు

రాష్ట్ర ప్రజలకు పంజాబు ముఖ్యమంత్రి వాగ్దానం

చండీఘర్, జూలై 6

"దాస్‌కమిటీ రిపోర్టు అనంతర కర్తవ్యాలను త్వరగా పూర్తిచేయడంకోసం తోడ్పడడం నా తక్షణ కర్తవ్యం అంత సంతోషం కలిగించే కర్తవ్యం కాదని అంటూ పంజాబు నూతన ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ అధికార స్వీకారం అయినాక అన్నారు.

ఆయన ప్రకటనలో ఇల్లా వుంది.

"సర్వతోముఖంగా విశ్వాసం కలిగించగల, సద్భుణాలను నాశనం చేసే భయాన్ని బోనారగల సుదృఢమైన, నిర్మలమైన పరిపాలనా వ్యవస్థకు అంకురార్పణ చేయడం చాలా ముఖ్యం. న్యాయం జరగాలి ప్రజా ప్రయోజనాలను కాపాడాలి.

"దాని వలన కొంతమంది అధికారులూ, తదితరులూ బాధ పడవచ్చు. అయితే దీనికి సంబంధించిన వారందరికీ ఒక్క మనవి ఏవన్నా చర్యలు తీసుకోవలసి వస్తే కనికొద్దీ తీసుకోవడం లేదని మాత్రం నమ్మండి. ప్రజా జీవితంలోనూ, ఉద్యోగ జీవితంలోనూ ఉన్నత స్థాయి ప్రమాణాలను స్థాపించేటందుకు అత్యవసర చర్యలు తీసుకోవలసి వుంది."

'మనవ్యవసాయాన్ని, పరిశ్రమలనూ ఇతోధికంగా సుసంపన్నం చేయడానికి మన సామాజిక సేవా కార్యాలను మరింత సమగ్రం చేయడానికి కావలసిన చొరవ, నేర్పు మన ప్రజలకు దండిగా వుంది. వారిలోని ఉత్సాహానికి దీటయిన ప్రభుత్వం కావాలి. అది నీతి న్యాయాలకు మూర్తిమంతం కావాలి. ఇతోధికమైన లక్ష్యాలను సాధించడానికై ప్రజలలోని సృజనాత్మక శక్తికి ఉద్దీపన కలిగి దాని అటువంటి ప్రభుత్వాన్నివ్యవధానికి నా సహచరులతో కలిసి నేను శక్తివంచన లేకుండా కృషిచేస్తాను.

"ముఖ్య మంత్రిగా పదవీ స్వీకారం చేసిన ఈ సందర్భంలో నాతరపున, నా సహచరుల తరపున రాష్ట్రంలోని వీర శ్రీ-పురుషులకు నా అభి వందనలు తెలుపుకొంటున్నాను.

భారతదేశ చరిత్రలో పంజాబు ఎన్నడూ తరబాల పాలిమై నిలబడుతూండడం కనిపిస్తుంది అయినా అక్కడే సమన్వయదృష్టి, సమ్మి శ్రీ ధృఢభావమూ నిరాటిల్లింది."

కామన్వెల్తు అప్పీళ్ల కోర్టు

కూడదని ఖండన

న్యూఢిల్లీ, జూలై 6

కామన్‌వెల్తు అప్పీళ్ళకోర్టును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రస్తావిస్తూ పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ అది 'తప్పుడు అభిప్రాయమనీ' 'అవరణలోఅసాధ్యం' అనీ వ్యాఖ్యానించారు.

'సామ్రాజ్యవాదపు ఛాయలున్నవి గనుక, స్వతంత్ర దేశాలకు ఆమోదయోగ్యంకాదని చెప్పారు.

కామన్‌వెల్తు దేశాలు ఆదార వ్యవహారాలలోనూ, సాంస్కృతిక విషయాలలోనూ, ప్రజల జీవన విధానాలలోనూ విన్నవ్యాన్ని కల్గియున్నాయని. ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధి ఆయా దేశాలు, తమ తమగుణమైన పద్ధతుల్లో పొగిస్తాయని చెప్పారు.

గతంలో లండన్‌లోని ప్రివీ కౌన్సిల్‌లోను అంతిమ న్యాయ స్థానంగా అంగీకరించబడినటంలో భారతదేశం సక్రమంగా వ్యవహరించిందని చెప్పారు. కామన్వెల్తుదేశాలకు ఒక అప్పీళ్ళ కోర్టును కల్గిఉండటం సాధ్యంకాదన్నారు.

దేశం వెలుపల నేపాలీ పెట్టుబడులు

నిషేధిస్తూ ప్రభుత్వం బిల్లు

కాట్మాండూ, జూలై 6

నేపాల్ పంపాదించుకున్న ధనాన్ని దేశం బయట నేపాల్ జాతీయులు పెట్టుబడులు పెట్టకుండా నిషేధిస్తూ నేపాల్ ప్రభుత్వం చట్టం చేయదలచింది

జాతీయ పంచాయతీకు నేడు సమర్పించిన 84-కిం బిల్లులు ప్రతిపాదనలను వివరిస్తూ మంత్రి వర్గ ఉపాధ్యక్షుడూ, ఆర్థికమంత్రి అయిన శ్రీ సూర్యబహదూర్‌షా పత్రికా విలేకరులకు ఈ విషయాన్ని చెప్పారు.

ప్రస్తుత పంచాయతీ సమావేశంలో ఈ చట్టం చేయబడుతుందనీ, అయితే దాని వలన నేపాలీయులు భారతదేశంలో పెట్టుబడులు కలిగి ఉండడానికి ఆటంకం కాదు దని ఆయన అన్నారు

"మరొకవిధంగా చెప్పాలంటే, ప్రభుత్వం అనుమతిస్తే తప్ప నేపాలీయులు నేపాల్ వెలుపల పెట్టుబడులు పెట్టలేరు. అయితే నేపాల్ వెలుపల ఉన్న పెట్టుబడులనుంచి లభించిన ఆదాయాన్ని విదేశాలలో తిరిగి పెట్టుబడి పెట్టడానికి వారికి స్వాతంత్ర్యం వుంటుంది.

డాక్టర్ భార్గవా పదవీ విరమణ

చండీఘర్, జూలై 6

పంజాబు రాష్ట్ర తాత్కాలిక ముఖ్యమంత్రి శ్రీ గోపీచంద్ భార్గవా పదవినుంచి తొలగుతూ ఒక ప్రకటన చేశారు

నేను ముసలివాడనై పోయాను. పైగా రోగవడి, బలహీనపడ్డాను నిర్మాణ కార్యక్రమంద్వారా దేశసేవ చేయడానికి ప్రయత్నించాను. గాంధీజీ 1914 లో అఖిలభారత చరఖా కార్యకర్తల సంఘాన్ని ప్రారంభించినప్పటి నుంచీ నాకు ఖాదీఉద్యమంతో సంబంధాలున్నాయి. ఖాదీ కార్యక్రమమేగాక ఇతర నిర్మాణ కార్యక్రమాలలో కూడ పని చేయ ప్రయత్నించాను నా మిత్రులూ సహ కార్యకర్తలూ ఎప్పుడూ నా తెంతగానో తోడ్పడుతూ వచ్చారు. ఈ బలహీన స్థితిలో కూడ నే చేయగలిగినంతలో నిర్మాణ కార్యక్రమాన్ని పాగించదలచాను నా దేశానికీ, నా దేశ ప్రజలకూ కొద్దిగానైనా సేవచేయగలుగుతున్నానంటే అది దేవుని దయ వుండడం వల్లనే నా యెడ చూపిన సద్భావానికీ, నా యెడ తనవద్ద చిన సహకారానికీ పత్రులకూ అభివందనలు."

బ్రిటిష్ గయానాలో వివిధ జాతులమధ్య కలహాలను నివారించేందుకనే సాకుతో ప్రభుత్వం పతకాలపై కఠినమైన ఆంక్షలు విధించింది.

ప్రభుత్వ కమిటీల్లో

ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు ఇతోధిక ప్రాతినిధ్యం

శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి డిమాండు

హైదరాబాద్ జూలై 7

"మన రాష్ట్రంలోని కేంద్ర కార్మిక సంస్థ లన్నింటిలోకి ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌దే మెజారిటీ అని యిటీవల ప్రభుత్వం జరిపిన సభ్యత్వం జరిపిన సభ్యత్వ పరిశీలనలో నిర్ధారణ అయింది ఈ దృష్ట్యా రాష్ట్రస్థాయిలో కార్మిక వ్యవహారాల పరిశీలన కోసం ఏర్పాటయ్యే అధికార, అనధికార సంఘాలన్నింటిలోనూ యీ సంస్థకు ఉచిత ప్రాతినిధ్యంయిస్తూ వాటిని పునర్నిర్మించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో ఈ క్రింది విధంగా వుంది

"కేంద్రప్రభుత్వం యిటీవల వివిధ కార్మిక సంస్థల సభ్యత్వ పరిశీలన జరిపింది. ట్రేడ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కు 61,955; ఐ. యన్. టి. యు. సి. కి 34,695; హింద్ మజ్దూర్ సభకు 5,235 సభ్యత్వం వున్నట్లు ఈ పరిశీలనలో నిర్ధారణ అయింది. ఈ లెక్కలు 1963 మార్చి మాసంలో ముగిసిన సభ్యత్వ వ్యవధికి సంబంధించినవి.

రాష్ట్రంలోని కార్మిక సంఘాలు తామే ఏకైక ప్రతినిధులమని చెప్పుకొనే ఐ. ఎన్. టి. యు. సి. వాదన బూటకమని తేలిపోయింది. గతంలో దపాలవారీగా జరిగిన సభ్యత్వ పరిశీలనల్లోనూ యిదే జరిగింది. రాష్ట్రంలో ఐ. యన్. టి. యు. సి సభ్యత్వం ట్రేడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుతో పోల్చితే నగానికి మించి యేనాయాలేదు

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, విద్యుచ్ఛక్తి, తంతి తపాలా, పోస్టల్ బ్యాంకులు, తీపూ పరిశ్రమల్లో పనిచేయిపెండెంటు యూనియన్లకు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులే నాయకత్వం వహిస్తున్నారు. ఈ యిండిపెండెంటు సంఘాల సభ్యత్వం సుమారు 76,000 వరకు వుంటుంది. వీటి సభ్యత్వాన్ని ఏ. పి. టి. యు. సి. క్రింద లెక్కించడంలేదు.

ఈ విధంగా రాష్ట్ర కార్మిక వర్గంలో అత్యధిక సంఖ్య ట్రేడ్ యూనియన్ కాంగ్రెసునే అనుసరిస్తున్నది. అయినా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ వుంది. త్రైపాక్షిక సభల నిర్ణయాలనూ, అదేశాలనూ దిక్కరించుతూ వుంది. ఏ.ఐ.టి.యు.సి. ని, ఐ.ఎన్.టి.యు.సి. ని ఒకే గాట కట్తూవుంది ఐ.ఎన్.టి.యు.సి. ని ప్రోత్సహించాలనేదే ప్రభుత్వ విధానంగా కన్పిస్తూ వుంది. కార్మికవర్గం ఐ.ఎన్.టి.యు.సి. నాయకత్వ విధానాలను తిరస్కరించి, ప్రభుత్వ అక్రమ విధానాలను అడుగడుగునా తీవ్రంగా ప్రతిఘటిస్తూవుంది.

ఈ వాస్తవాలన్నింటి దృష్ట్యా ప్రభుత్వం యేర్పాటు చేసే అధికార, అనధికార కమిటీలన్నింటిని వివిధ కేంద్ర సంస్థలకు, వాటి బలాబలాలకు అనుగుణంగా ప్రాతినిధ్యం వుండే విధంగా పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఐక్యతా ప్రతిపాదనల తిరస్కృతి

(1 వ పేజీ తరువాయి)

రించేందుకు తనకు అంగీకారమేనని కూడ వారు తెలియచేశారు. దీనికి కేంద్ర కార్యదర్శివర్గ ప్రతినిధులు సమాధానంచెప్పుతూ గత 2, 3 పరిణామాలనంతరం జాతీయ సమితి అభిప్రాయాలకు పాత కార్యదర్శివర్గం ఏ మాత్రం ప్రాతినిధ్యం వహించడం లేదని అందుచేత ఎవరుద్దరించడటం సాధ్యపడదని చెప్పారు. ఈ సందర్భంలోనే కేంద్రకార్యదర్శివర్గ ప్రతినిధులు దీనిని మరింత వివరిస్తూ 32 మందికి తగిన ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ కార్యదర్శి వర్గాన్ని పునర్నిర్మాణం చేయటానికి తమకు అంగీకారమేనని, అదే సమయంలో జాతీయ సమితిలోని మెజారిటీ సంఘాలు పూర్తి ప్రాతినిధ్యం ఉండాలని చెప్పారు.

జాతీయ సమితి అధికారానికిగాని మెజారిటీ నిర్ణయాలకుగాని ఎటువంటి భంగమూ కలుగకూడదు. అనేక సమస్యలపై అంగీకృత నిర్ణయం జరిగే అవకాశమూ, మరికొన్నిటిపై నిర్ణయాలను వాయిదావేసే అవకాశం ఉన్నప్పటికి జాతీయ సమితి అధికారానికి లోపం కలుగరాదని కేంద్ర కార్యదర్శివర్గ ప్రతినిధులు వివరించారు. నిర్ణయాలను వాయిదావేయటం జాతీయ సమితికే వదలి పెట్టారు.

క్లుప్తంగా చెప్పాలంటే యివీ సంభాషణల్లోని వాస్తవాలు

వారుచేసిన ప్రతిఒక్క ప్రతిపాదనకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనను చేయటం జరిగింది. విభేదాలను పరిష్కరించుకునేందుకై సూత్రబద్ధమైన ప్రాతిపదికను కార్యదర్శివర్గ ప్రతినిధులు సూచించారు.

అందుచేత ఈ సూత్రబద్ధ పైజరిగి ఆమోదించి పోటీపార్టీ కార్యకలాపాలను విడనాడటం, జాతీయ సమితి సూచించినట్లుగా ఐక్యతా అంగీకార పంథాను అవలంబించటం, ఆ విధంగా పార్టీ ఐక్యతకై ముఖ్య విభేదాలన్నిటిని పరిష్కరించుకునేందుకు ఐక్య పార్టీ మహాసభను జరపడం ఈ 32 మంది సభ్యులపైన. వారిని బలపరచేవారిపైన ఇక ఆధారపడి ఉంది.

శ్రీ నంబూద్రిపాద్‌తో భూపేష్‌గుప్త చర్చలు

న్యూఢిల్లీ, జూలై 6

కమ్యూనిస్టు పార్టీలో ఐక్యతను సాధించే నిమిత్తం పార్టీ తరపున శ్రీ భూపేష్‌గుప్త ప్రారంభించిన సంభాషణలు నేడు తిరిగి యిక్కడ కొనసాగాయి. పోటీ పార్టీ నాయకులలో ఒకరైన శ్రీ నంబూద్రిపాద్ నేడు శ్రీ భూపేష్ గుప్తను కలుసుకుని మాట్లాడారు. అంతకుముందు శ్రీ జ్యోతిబాసు, శ్రీ ప్రమోద్ దాస్, శ్రీ హరికృష్ణ సింగ్ సూర్జిత్‌లతో కూడ జరిపిన సంభాషణల గురించి శ్రీభూపేష్ గుప్త శ్రీ నంబూద్రిపాద్‌కు వివరించారు. ఈ సంభాషణలు వివరమైనట్లు శ్రీ జ్యోతిబాసు ప్రకటించిన విషయం విదితమే.

పార్టీలో ఐక్యతను పునరుద్దరించడానికి కమ్యూనిస్టుపార్టీ నాయకులు జరిపిన సంభాషణలలో ఇది మూడవది. శ్రీ నంబూద్రిపాద్ శ్రీ గుప్త మావనపై ఢిల్లీవచ్చి మొదటిసారి సంభాషణలు జరిపారు.

తెనాలిలో జరుపుతున్న సదస్సులో పోటీ పార్టీని ఏర్పాటు చేస్తారా అని విలేకరులు అడుగగా శ్రీ నంబూద్రిపాద్ ఎట్టి సమాధానం చెప్పలేదు.

నేటిరాత్రి శ్రీ నంబూద్రిపాద్ తెనాలిలో జరిగే పోటీ సదస్సుకు బయలు దేరి వెడుతున్నారు. పార్టీ కార్యదర్శివర్గంలో తాము, ఇతరులు జరిపినదర్శలగురించి సదస్సుకు వివరించుతామనీ ఆ తరువాత ఏమిచేయాలో ఆ సదస్సే నిర్ణయిస్తుందనీ అన్నారు.

తెనాలిలో పోటీ పార్టీ సదస్సు

తెనాలి, జూలై 6

జూలై 7 - నుండి 11 వ తేదీవరకు 180 మంది ప్రతినిధులతో ఇక్కడజరిగే తమ అఖిల భారత సదస్సులో రెండు సిద్ధాంత సంబంధమైన దర్శనివేదికలు, రెండు ముసాయిదా కార్యక్రమాలు చర్చింపబడతాయని పోటీ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు. ఇందులో ఒక ముసాయిదా, పార్టీనుండి తొలగింపబడిన 32 మందితో సహా 5కి-మంది తరపున శ్రీ బసవపున్నయ్య తయారు చేసినది. మరొక ముసాయిదా, పార్టీనుండి తొలగింపబడిన 32 మందిలో ఒకరైన వ శ్రీ నంబూద్రిపాద్ తయారు చేసింది.

శ్రీ నంబూద్రిపాద్ తన ముసాయిదా కార్యక్రమంలో "జాతీయ ప్రజా ప్రజాస్వామికాన్ని" లక్ష్యంగా చేసుకోవాలని అంటే, శ్రీ బ

రేడియో

గురువారం, జూలై 9
శక 1886 ఆషాఢ 18

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 ఆం. వా. 6-45 రామదాసు కీర్తనలు; 6-05 సూక్తిముక్తావళి; 7-00 తె వా 7-15 చతురంగము. 7-30 తె. రాజామణి. 8-00 ఆం. వా: 8-15 ప్రాంజలి. 8-30 క్లారినెట్. 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 హై. రిలే. 1 00 తె రాజామణి 1-30 వాద్యసంగీతం; 1-40 హిం. వా. 1-50 తె వా: 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం. 6-20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె. వా 7-15 గ్రామస్థులకు: 7-30 హై. రిలే. 7-45 మ రిలే. 8-30 ది రిలే. 8-40 పిల్మ్ సంగీతం. 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం వా 9-15 ఆంగ్లమున 9-25 విరామ సంగీతం. 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము; 10-30 ఆం.వా: 10-35 సమాప్తి-జన గణ మన.

హైద్రాబాద్ - ఏ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ; 6-40 ఆం వా; 6-45 వి. రిలే 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా; 7-15 సంకీర్తనం 7-30 లలితసంగీతం. 7-45 సంగీతశిక్షణ. 8-00 ఆం వా. 8-15 మి. వలె. 8-30 వి వలె. 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు. 1-00 స్త్రీలకు (ఉర్దూ). 1-30 లలితసంగీతం; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 హై. వి. వలె. 2-10 ఉ. వా: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6.05 ప్రాం. వా 6-15 ప్రస్తుతాంశం; 6-20 ఉర్దూలో కార్యక్రమం. 7-00 తె. వా. 7-15 మరాఠీ శ్రోతలకు. 7-30 హై. వి వలె. 7-45 మ. రిలే; 8-30 ది రిలే; 8-40 విరామ సంగీతం; 8-45 విస్డాల్ హుస్సేన్ ఖాన్. తోత్సా భోర్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం వా: 9.15 ఉ పా: 9-30 గుజరాతీ (1 వ భాగం. రూపకం). 10-30 ఆం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3255 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హై ఎ.వలె: 7-45 సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై.)
8-00 హై ఎ. వలె: 9-00 సమాప్తి.
42 02 మీ (7140 కిలోసై)
మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె. 2-00 వాతావరణ సూచన. తె. పటరాజన్; 2-30 సమాప్తి.
సాయంత్రం. 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 క్రీడారంగ సమీక్ష. 7-40 విరామసంగీతం: 7-45 హై ఎ. వలె: 8-45 తమాసపాటలు 8-50 విరామసంగీతం. 8-55 హై ఎ. వలె. 9-15 ఆంగ్లం. 9-25 విరామసంగీతం. 9-30 హై ఎ. వలె: 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 ఆం. వా: 6-45 మంగళ గానం; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి 7-30 మ. ఎ. వలె. 8-00 ఆం. వా: 8-15 సమాప్తి

211.3 మీ 1420 కిలోసై
41.90 మీ 7160 కిలోసై

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు. 12-30 సమాప్తి
1-00 జానకి స్వామినాథన్; 1-30 ఆం వా. 1-40 గీతమంజరి; 1-50 తె. వా. 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 ఆం. వా. 6-05 తెయిది తిరిప్పుగళ్. 6-20 వాతావరణసూచన. స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 వీణ. 7-00 తె వా; 7-15 వీణ. క్లారినెట్; 7-30 జానకి స్వామినాథన్. 7-45 రాగం. తానం. పల్లవి 8-30 శ్రోతలు కోరిన పాటలు 8-55 ప్రస్తుతాంశ; 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లము; 9-30 అఖిలభారత టూనక కార్యక్రమము (తెలుగు) 10-30 ఆం.వా 10-35 సమాప్తి-జన గణ మన

ఎక్కడవిన్నా! ఎవరు చెప్పినా!! ఇదేమాట!!!
"విశాలాంధ్రలో విజయం తథ్యం"
విశాలాంధ్ర ట్యుటోరియల్ కాలేజి,
స్థాపితం 1954 ఏ పి కాలేజి వెనుక, 2 వ లైను, పాంబిశపేట గుంటూరు
ప్రారంభం జూన్ 22 P U. C, మెట్రిక్. S S L C క్లాసులకు నుశిక్షణ.
స్త్రీలకు విడి గాఖ. లేబరేటరీ. హాస్టల్సు గలవు వార ఏరికలు
• ఒక వారము ఉచిత శిక్షణ • రాత్రిళ్ళు తరిపించుట ప్రత్యేకత
REMEMBER ప్రిన్సిపాల్: K M L గన్
UNDER GUN'S SYSTEM YOUR SUCCESS IS GUN SHOT!!
కావలెను; బయాలజీ. తెలుగు టీచర్లు కావలెను

బెంగాల్ లేఖ:

ఆవగింజల వ్యాపారంలో గుత్త వ్యాపారులకు రు.5 కోట్లు లాభం

దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభకు ఆ వర్గాలనుండి విరాళాల సేకరణ

కలకత్తా, జూలై 4

ఆవాల వ్యాపారం కొద్దిమంది గుత్త దారులకు పట్టిన బెంగాల్ ప్రభుత్వం వప్పజెప్పడంద్వారా వారు ప్రజల నోచుకొట్టి 5 కోట్ల రూపాయలు సంపాదించుకొనేటందుకు అవకాశంకలిగించింది.

గడచిన నెలలో ఆవాలు మణుగు 47 50 న. పైసలు నిర్ణయించడం ద్వారా ఈ దోపిడిని ప్రభుత్వం సులభం చేసింది. ఇతర రాష్ట్రాలలో మణుగు 32 రూపాయలుంది. పట్టిన బెంగాల్ ఏటా 66 లక్షల మణుగులు దిగుమతి చేసుకొంటుంది రవాణా ఖర్చులు, లాభాలు అన్నీ కలిపినా మణుగుకి రు. 40 లు కన్న ఎక్కువ ఇవ్వనక్కర్లేదు.

అవాలూ, ఆవనూనె వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్న ప్రజాభిప్రాయాన్ని విరాకరించి ప్రభుత్వం ఈధర నిర్ణయించింది. ఈవేళ వ్యాపారస్థులు ఆ ప్రభుత్వ నిర్ణయాన్ని నిర్భయంగా తోసివేస్తున్నారు. ఈ విధంగా వ్యాపారాన్ని కొంతమంది గుత్తవ్యాపారుల చేతులలో వుంచడాన్ని వ్యాపారస్థులుకూడా వ్యతిరేకిస్తున్నారు

ప్రభుత్వపార్టీనే చిక్కుల్లో పెడుతున్న ఈ నీతివిషయం కూస్యులయిన గుత్తవ్యాపారస్తులకు ప్రభుత్వమూ, ప్రభుత్వపార్టీ ఎందుకు లొంగిపోతున్నాయి: దానికి కారణం వుంది.

త్వరలోనే బెంగాల్‌లోని దుర్గాపూర్‌వద్ద జరిగే కాంగ్రెసు మహాసభ జరగబోతుంది. భువనేశ్వర్‌లో విజయవాడ్నాయక్ చేసిన దానికన్న ఎక్కువ ఆర్భాటం. హడావిడి చేయదలచుకొన్నారు. భువనేశ్వర్ మహాసభకు 22 లక్షలు ఖర్చయింది. అక్కడ ఆహారపదార్థాల బోకు వ్యాపారాన్ని జాతీయం చేయాలనే సమస్యను దేశం దృష్టికి తేవడం జరిగింది.

వెంటనే ఒరిస్సాలోని లోకుబియ్యం వర్తకులు రాష్ట్రంలోని సరుకంతా కొనేసి, ఆ బియ్యంమీద ఆధారపడివున్న పొదుగు రాష్ట్రాలతో బేరం ప్రారంభించారు. రాష్ట్రాన్ని సరిపాలిస్తున్న విజా పట్నాయక్, బిరేన్ మిత్రాల ముఖ వారికి వెనుకదన్ను.

ఇటీవల కలకత్తాలో పట్టిన బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు సమావేశం జరిగింది. దానికి తక్కువలో తక్కువ 42 లక్షలు ఖర్చు అవుతుందని అందనాలేరు. దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం సమీపంలోని 900 ఎకరాల అడవిలో అడుదినకములయిన రోడ్లు, అన్ని సదుపాయాలతో కూడిన నూతన నగరాన్నే నిర్మించడం అంటే మాటలు కాదు

అప్పుడే బుల్‌డోజర్లను రప్పించారు. మహాసభను గొప్పగా నిర్వహిందడానికై రాష్ట్ర ప్రభుత్వమూ, రాష్ట్ర కాంగ్రెసూ సంయుక్తంగా కార్యక్రమం చేసుకున్నాయి దబ్బుఒకసమస్య కాదు అడక్కుండానే వచ్చిపడుతూంది. వర్తకులలో మంచి ధనమూ, బలమూ వున్నవారి చేతులలోనే ఆహారపదార్థాల వ్యాపారం సాగుతూంది. కాంగ్రెసు మహాసభ జరగాలంటే కావలసిన విధి వారిచేతుల్లోంచే రావాలి.

దుర్గాపూర్ కాంగ్రెసు మహాసభ నిర్వహణకు ప్రధాన బాధ్యతయిన శ్రీ అతుల్య ఘోష్ మనస్సులో తన్ను చేస్తున్నామనే బెదురు బాధిస్తూండేమో తమ్ము ఎవరో ఏదో అన్నట్లు దానికి సమాధానం ఇస్తున్నట్లూ ఓ ప్రకటన చేశారు. ఆహార పదార్థాలలో దళ్లవ్యాపారం చేస్తున్నవారితో తమ పార్టీ రాజీ పడిందన్నమాట అబద్ధ మన్నా రాయన దానిలో.

దుర్గాపూర్ మహాసభకు కావలసిన ధన మంతా ప్రజలనుంచే పోగుచేయ గలనని ఆయన ప్రకటించారు. కాని అది సర్వా బద్ధం. కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన ఈ 17 ఏళ్ళలోనూ, అయిదేళ్ళ కోమారు వోట్లకు తప్ప అది ప్రజలవద్దకు వెళ్ళిందే లేదు.

ఆహార వ్యాపారస్థులకు ప్రభుత్వం చేవ తెలుసు దానికి వారు స్వలాభానికనుయోగించుకొంటున్నారు. ధరలు పెరగకుండా నిరోధించడానికై ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను నిర్వయంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. బియ్యం బోకు వర్తకులు రాష్ట్రంలో బియ్యం కనబడకుండా దాచేశారు ప్రభుత్వానికన్నీ తెలుసు

ఆ బియ్యం ఎక్కడున్నదీ ప్రభుత్వానికి తెలుసుననీ అయితే అదంతా కొద్ది కొద్ది మొత్తాలుగా దాలచోట్ల దాచిపెట్టి నుండి నుంచి తప్పించుకు పోగలుగుతున్నారనీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి సి. సేన్ స్వయంగాచెప్పుతున్నారు.

వ్యాపారస్థుల్ని యేమీ చేయలేక, బ్లాక్ మార్కెటు రేట్లకు వస్తువులు కొనడం శిక్షార్హం అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు ప్రకటించింది. కొనుగోలుదార్లలో ప్రతిపక్షపు వృద్ధి పొందిందనడానికి ప్రభుత్వయొక్క ఎత్తకం అది

అయితే ఆవనూనె వ్యాపారంలో పెద్దకుర్రపాగిలుదాలు ఏప్రిల్‌వరకూ ఆవనూనె చిల్లరగా కిలో 2 రూ.లకు దొరికేది. బజారులో ధర పెరిగే సూచనలేవీ కనిపించలేదు ఇంతలో దుర్గాపూర్ మహాసభ వార్త పత్రికలలో వచ్చింది. వెంటనే ఆవనూనె ధర పెరగడం ప్రారంభమయింది బంగాళాదుంపలు 30-40 పైసలున్నా ధర 75 పైసలకు పెరిగింది

పట్టిన బెంగాల్ ప్రభుత్వం ధర లెందుకు పెరిగాయో తెలుసుకోనుకూడాలేదు వర్తకులు చెప్పినట్లు ఆవనూనె అరీదు కిలో రూ. 3 లు నిర్ణయంచేసింది. ఆ ధర పెరగ నివ్వమని వర్తకులు మొదట ఒప్పుకొన్నారు. కాని, మరికాస్త నొక్కుతే మరింతలాభం తీసేటందుకు ప్రభుత్వంచేత ఒప్పించవచ్చు ననుకొన్నారు. ఆవాలు కనబడకుండా తొక్కిపెట్టి నారంభించారు. దానితో ధర రోజురోజుకి పెరిగిపోసాగింది.

ఆవాలధర మణుగు 43రూ లకు నిర్ణయించి తేసే మిల్లులవారు కంట్రోలు ధరకు నూనెను అమ్మగలుగుతారనీ, ఆ లధర కంట్రోలు చేయకపోతే నూనెధరను నిలబెట్టటం సాధ్యం కాదనీ ఆవ్యాపారంతో సంబంధంవున్నవారంతా ప్రభుత్వానికి సలహా ఇచ్చారు.

కాని, ఆ సలహాలను లెక్కచేయకుండా ప్రభుత్వం ఆవనూనె ధరను కిలో రూ 3 ల నుంచి రు 3-25 కు పెంచింది అయినా నూనె బజారుకి రాలేదు. దానికి కారణం సరుకులేక కాదు. మిల్లులు సరుకు తొక్కిపెట్టి కొద్ది కొద్దిగా మార్కెటుకు వదలుతూండడమే దీనికి కారణం.

గ్రీసుతో సైప్రస్ ఏకీకరణకు చర్య

గ్రివాస్ విజ్ఞప్తి

నికోసియా, జూలై 6

గ్రీసుతో సైప్రస్ ఏకీకరణకు చర్య తీసుకోవలసిందిగా సైప్రస్ ప్రజాప్రతినిధుల ప్రత్యేక సమావేశంలో నేడు మాట్లాడుతూ మాజీ ఎఓకా నాయకుడు జార్జి గ్రివాస్ కోరాడు

గత మాసంలో మొదటిసారిగా గ్రీసునుండి తిరిగివచ్చి సైప్రస్‌లో కనిపించిన గ్రివాస్ అప్పట్లో గ్రీసుతో ఏకీకరణ విషయమై ప్రస్తావించలేదు.

గత శుక్రవారం గ్రివాస్ నికోసియాలోని ఒక జనరల్ అస్పత్రిలోని ఏ ఇండియ రోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన ప్రధాన లక్ష్యం ఏకీకరణ అని చెప్పాడు.

నిన్న పామగుస్తాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ తాను రాజకీయనేత్తగా రాలేదని, మాతృభూమి గ్రీస్‌తో సైప్రస్ ఏకీకరణ లక్ష్యం కోసం వచ్చిన ప్రతినిధి నని చెప్పాడు.

'దేశాయ్ అవార్డు కాలపరిమితిని పొడిగించరాదు'

ప్రభుత్వానికి బ్యాంకు ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

అల్లాహాబాద్, జూలై 6

దేశాయ్ అవార్డు కాలపరిమితిని పొడిగించరాదని అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ అవార్డు కాలపరిమితి ఈనెల 30వ తేదీతో తీరిపోతుంది

బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కేంద్రకమిటీ మూడు రోజులుగా ఇక్కడ సమావేశమౌతూవుంది ఈ సమావేశం నేడు ముగిసింది.

మూడవతరగతి, నాలుగవతరగతి బ్యాంకు ఉద్యోగుల వేతనాలలో నూటికి 20 వంతులు పెంచాలని, నాలుగవ తరగతి ప్రాంతాన్ని రద్దు చేయాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది

కేంద్రకమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకార్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 4 వ తరగతి ప్రాంతాన్ని రద్దుచేయాలని దేశాయ్ అవార్డు తనంతట తానుగా ఏపారసు చేసిందని చెప్పాడు

బ్యాంకు ఉద్యోగుల మొత్తం జీతాలసుప్రాతిపదికగాతీసుకొని ప్రావిడెంటుఫండు వర్తింపచేయాలని కేంద్ర కమిటీ కోరుతున్నదని ఆయన చెప్పాడు

ప్రస్తుతం నాలుగవ తరగతి బ్యాంకు ఉద్యోగులకు నాంవత్సరిక ఇంక్రిమెంటు రూపాయి మాత్రమే ఇస్తున్నారని దీనిని హెచ్చించాలని కమిటీ సూచించిందని ఆయన చెప్పాడు

ద్రాక్షిపంట ఉత్పత్తిదారుల సదస్సు

పూనా జూలై 6

అఖిలభారత ద్రాక్షపంట ఉత్పత్తి దారుల సదస్సు జూలై 26, 27 తేదీలలో ఇక్కడ జరుగబోతున్నది

ద్రాక్ష తోటల పెంపకానికి సంబంధించిన సకల విషయాలపై ఈ సదస్సులో ప్రసంగాలు చేయబడతాయి.

అఖిల భారత ద్రాక్ష పంట పోటీలలోను, వివిధ రాష్ట్రాలలో జరిగిన పోటీలలో బహుమతులు పొందిన వారిని ఈ సదస్సులో సన్మానించబోతున్నారు.

దక్షిణ వియత్నాంలో అమెరికన్ నష్టాలు

హాంకాంగ్, జూలై 5

ఈ సంవత్సరం మొదటి ఆరునెలలలో దక్షిణ వియత్నాం ప్రజాసైన్యం చేతిలో అమెరికను సుగుయెన్‌ఖాన్ ముఠా వారి సైన్యాలు 42 వేలు నష్టపడ్డాయని ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించినట్లు తెలుస్తూంది.

నష్టపడినవారిలో 511 మంది అమెరికన్ మృతులు కూడా చేరి వున్నారు వీరుగాక 29 వేల మంది సైన్యాలను వదలి వెళ్ళిపోయారు.

498 విమానాలను కూల్చడమో, నష్టపరచడమో జరిగిందనీ, సీటోనూ - మెట్టమీదనూ కూడ నడవగల సాయుధ శకటాలు, తదితర వాహనాలు 278 వరకు ధ్వంసం చేయబడినాయనీ 84 నౌకల్ని ముంచడమో, నష్టపరచడమో చేశారనీ ఆ ప్రకటన తెలుపుతూంది.

దక్షిణవియత్నాం భూభాగంలో నాలింట మూడువంతులమేర విముక్తి చేయబడిందని ఆ ప్రకటన ఎవరించింది.

మిర్యాలగూడెం సమితి అధ్యక్షుని ఎన్నిక

మిర్యాలగూడెం, జూలై 7

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం పంచాయతీ సమితికి కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన అభ్యర్థి శ్రీ యం రామచంద్రారెడ్డి (అడ్వకేట్) అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆయనతో పోటీచేసి ఓడిపోయిన శ్రీ జానకి రాంరెడ్డిగారిని కాంగ్రెసు కానన సభ్యుడు బలపర్చారు.

శ్రీమతి భాగ్యమ్మ గెలుపొందారు. శ్రీ శ కృష్ణమూర్తిగార్లు కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటుతో కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

పూనా సమీపంలో వరదలు

పూనా, జూలై 7

పూనా నగరానికి కుడివైపుగా ఆనుకొని ప్రవహించే ముఠానది నది రోజులనుండి పొంగుతూ నేటి ఉదయం పట్టణంలోని అధికారులకు, ప్రజలకు ఆందోళన కలిగించే స్థాయికి చేరుకుంది.

కాని దాదాపు సాయంత్రం గం. 1-30 లకు నీటి మట్టం తగ్గుదల ప్రారంభమయింది రేడియోద్వారా మా లౌడ్‌స్పీకర్లు పెట్టి పోలీసు వ్యాన్‌లద్వారానూ, వరదలప్రమాదం నగరానికి ఏ మాత్రం లేదని, ఖతక్ వలనవచ్చే అనకట్ట కెట్టి ప్రమాదం లేదని అధికారులు ప్రకటించారు.

సమగ్రమైన మార్కెట్ బిల్లు

వచ్చే శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్టనున్నామని వ్యవసాయమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూలై 6

సమగ్ర మార్కెట్ల బిల్లును నవంబరులో జరిగే శాసనసభా సమావేశంలో ప్రవేశపెడతామని వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఏ. బలరామి రెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

కృష్ణాజిల్లాలోని ప్రతి తాలూకా కేంద్రంలోనూ మార్కెట్టు యార్డును ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వంవద్దగానీ, జిల్లా మార్కెట్ కమిటీవద్దగానీలేదని శ్రీ పేట దానయ్య అడిగిన ప్రశ్నకు మంత్రిసమాధానంగా చెప్పారు.

1963-64 సంవత్సరంలో 44,560 క్వింటాళ్ళు నెయ్యి రాష్ట్రంనుండి ఎగుమతి అయ్యిందనీ 2 62 కోట్ల రూపాయలు వచ్చిందనీ శ్రీ రాజగోపాల్ నాయుడు (న్య) అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశారు నేతిని తరగతులవారీగా విభజించే కేంద్రం కడప జిల్లాలోని ముద్దనూరువద్ద ఉందనీ విజయవాడ, సామర్లకోటవద్ద మరిరెండు కేంద్రాలను నెలకొల్పటానికి ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు

వసుసంవర్ధకశాఖ ప్రచార విభాగాలను రెంటిని ఏర్పాటు చేశామనీ, ఒకటి హైదరాబాద్‌లోనూ అనుబంధంగానూ, రెండోది విజయవాడలోని ఎమర్జెన్సీ పాల సరఫరా ప్రాజెక్టుకు అనుబంధంగానూ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ శాఖకు సంబంధించిన అయిదుగురుఉద్యోగులను 1964-65 లో ఉన్నత శిక్షణకు విదేశాలకు పంపించామనీ, పశు సంవర్ధక శాఖలోని వివిధ భాగాలలో అయిదుగురు మన దేశంలోని ప్రత్యేక శిక్షణ పొందుతున్నారనీ చెప్పాడు

జంట నగరాలలో పాల సరఫరా మళ్ళ కానికి 1963 - 64 సంవత్సరంలో 16, 43 235 రూపాయలు ఖర్చుపెట్టారనీ, రోజూకు 5, 883 లీటర్లపాలు సరఫరా అవుతున్నాయనీ చెప్పాడు.

అటవీశాఖలో బకాయిలు

1963 డిసెంబరు నాటికి ఒకటి నాటికి అటవీశాఖ బకాయిలు మొత్తం 54 26 587 రూపాయలనీ యీ సంవత్సరం జనవరి ఒకటి నాటికి 1, 13, 905 రూపాయలు వసూలు అయ్యాయని శ్రీ ఏ. వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశాడు.

రాష్ట్రంలోని మైనర్ ఇరిగేషన్ పథకాలను పరిశీలించటానికి ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ జిల్లాలలో పర్యటిస్తుందనీ, మైనర్ ఇరిగేషన్ పథకాలకు సంబంధించిన వివేదికలను అందవలసిన పరిశీలించి, ప్రభుత్వానికి సిఫార్సులు అందజేస్తుందని ఆ సిఫార్సులను ఆధారం చేసుకుని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేస్తుందని పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి శ్రీ ఏ. సి సుబ్బారెడ్డి, శ్రీ సి ఎ సత్యనారాయణరాజు (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

హైదరాబాద్ - ఎళావర్తాలమధ్య నిర్వహించిన విమానసర్వీసువలన భారత విమాన సంస్థకు 1961-62లో 216,343 రూపాయలు 1962-63 లో 2 04 471 రూపాయలు చెల్లించినట్లు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు (సి డి. ఎల్ ఎస్) అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ మంత్రి తెలియజేశారు

హైదరాబాద్ - విశాఖపట్నంల మధ్య యివ్వబడివలె వారానికి రెండుసార్లు కాకుండా మూడుసార్లు సర్వీసును ఏర్పాటుచేయాలని శ్రీ శెన్నేటి కోరారు శ్రీకాకుళం. విశాఖపట్నం జిల్లాల శాసన సభ్యులకు విమాన ప్రయాణం ఖర్చులు యివ్వాలనికూడా మాదిరి చారు.

ఈ సూచనతో మంత్రి ఏకీభవించారు అయితే కార్యవిధానంలో వచ్చే చిక్కులను వివరించారు విమాన సర్వీసు నడపటం వలన వచ్చేనష్టంలో కొంతభాగాన్ని భరించమని విశాఖపట్నం రేవు అధికారులను, నూనెతిత్తి కర్మాగారం అధికారులను ప్రభుత్వం కోరగా వారు అందుకు అంగీకరించలేదని మంత్రి తెలియ జేశారు.

గ్రామాధికార్లపై ఆరోపణలు

అనకాపల్లి తాలూకా స్వయంభూవరం గ్రామాధికారిపై ధనం దుర్వినియోగంచేసినారనీ, మరి యితర ముఖ్యమైన ఆరోపణలు చేయబడ్డాయనీ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు యీ ఆరోపణలను విచారించారని, తగిన శిక్షణా దర్యాప్తు అతనిపై తీసుకుంటున్నారనీ రెవెన్యూ శాఖామంత్రి శ్రీ యన్. రామచంద్రారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశాడు.

ఖడక్‌వలస వరదల్లో చిక్కుపడిన జనం

పూనా, జూలై 6

ఖడకవలస డామ్ వద్దమట్టి గట్టున ఒక ఎత్తయిన దిబ్బమీద ఒక కంట్రాక్టరు తన సామానులకు కాపలాగా వుంచిన మనుష్యులు అయిదుగురు వరదల మధ్యన ఆ దిబ్బమీద అరు రోజులుగా చిక్కుబడిపోయారు. గడిచిన 10 రోజులనుంచీ భారీ వర్షాలువడి దానిచుట్టూ నీరు నిలబడి వారిని కదలకుండా చేసేవింది.

మబ్బులు, గాలి, ప్రవాహంలో ఎదురు మూలంగా వారిని తుడిగట్టుకు తీసుకువచ్చే టందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. మబ్బులు మూసిన సహ్యాద్రుల నడుమ మండరంచేత ఆ ప్రదేశానికి హెలికాప్టర్లను పంపడం ప్రమాదకరంగా భావించబడింది. అయితే వారివద్ద ఆరేడు రోజులకు సరిపడా ఆహారపదార్థాలున్నాయనీ, వారికి ధైర్యం కలిగిస్తూ మరికొన్ని ఆహారపదార్థాల్ని రజ్జు మార్గాన పంపడానికి ప్రయత్నిస్తామనీ అధికారులు చెప్పున్నారు

భూటాన్ గ్రామాలపై టిబెట్ దృష్టి

న్యూఢిల్లీ, జూలై 6

ఉత్తర భూటాన్‌లోని 8 గ్రామాలు టిబెట్‌కు చెందినవంటూ టిబెటన్ కాపలా కరపత్రాలు పంచారన్న పత్రికావార్త నిజమో అబద్ధమో భారతప్రభుత్వం పరిశీలిస్తూంది.

తొవాంగ్‌కు సరళంగా మైళ్ళ దూరంలో వున్న కాషింగాంగ్‌జాంగు అనే చోట ఈ కరపత్రాలు పంచబడ్డాయని పత్రికలలో వార్త ప్రకటించబడింది.

కాంగ్రి, కార్పెంగు, చెక్పార్, జాంగు కాంగు టున్సు, జాంఘి, దిరాపూ, దాకోస, కచార్ గ్రామాల పేర్లు కరపత్రంలో టిబెట్ గ్రామాలుగా పేర్కొనబడ్డాయట

పురానాగరికత శిథిలావశేషాలు నేపాల్ సరిహద్దుల్లో బయల్పడిన వైనం

పిథోరాఘర్, జూలై 6

ఉత్తరప్రదేశ్, నేపాల్ సరిహద్దులలోని టిన్‌కర్ గ్రామంలో కొందరు గొర్రెల కాపర్లు మనుష్య కంకాళాలతో నిండివున్న ఒక గుహను చూశారు టిబెట్ సరిహద్దులలోని అతరు ఇండియను గ్రామం గార్బియాంగ్‌కు అది అనుమైళ్ళలో వుంది.

మధ్యనేపాల్‌లో క్రీస్తుశకం 5-6 శతాబ్దాలలో ఉద్భవస్థితిలోవుండిన శింకోపే నాగరికతకు చెందిన గ్రామంగా టింకర్‌ను పేర్కొంటారు.

బట్టలతోసహా పూర్తంగా లభించిన ఈ మానవకం కాళాలనుబట్టి శింకోపే నాగరికతను గురించి తెలుసుకోవచ్చునని భావించబడుతూంది. ఈ నాగరికతగూర్చి పరిశోధనలు చేస్తున్న కొందరు ఆపాదేశ వండితులు ఆ ప్రాంతాన్ని అప్పటికే మూడు పర్యాయాలు వచ్చి చూసివున్నారు.

ద. రొడీషియపై కామన్‌వెల్తు ప్రధానుల సభలో ఆఫ్రికా దేశాలసమైక్య వైఖరి

లండన్, జూలై 6

కామన్వెల్తు ప్రధానుల సమావేశం నందర్భంలో లండన్ చేరుకున్న ఆఫ్రికాదేశాల విదేశాంగ మంత్రులుందరూ, దక్షిణ రొడీషియా, తదితర కామన్వెల్తు సమస్యల విషయంలో ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించుకోవడం కోసం వేడొక జనాంతిక సమావేశం జరుపుతున్నారు.

దక్షిణ రొడీషియా జనాభాలో అత్యధిక సంఖ్యాకులయిన ఆఫ్రికన్ జాతీయులకు ప్రభుత్వాధికారం అప్పగించేందుకు బ్రిటన్ తగిన చర్యలు తీసుకోవాలని స్వతంత్ర ఆఫ్రికా దేశాల ప్రభుత్వాలు డిమాండు చేస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే. ఇప్పుడక్కడ శ్వేతజాత్యహంకారుల ప్రభుత్వం ఉంది.

ఆఫ్రికా దేశాల విదేశాంగ మంత్రులు ఇలా ప్రత్యేకంగా సమావేశం కావడాన్నిబట్టి కామన్వెల్తు ప్రధానుల సమావేశం ప్రారంభంలోనే దక్షిణ రొడీషియా సమస్యను వాటు చర్చకు తీగలరని పరిశీలకులు భావిస్తున్నారు. ఆ సమస్యను సమావేశం చివరిరోజులకు వాయిదా వేయాలనేది బ్రిటిష్ ప్రభుత్వపు ఉద్దేశం

దక్షిణరొడీషియాలో సార్వజనీన ఓటింగు హక్కు, మనిషి కాక ఓటు సూత్రాల ప్రాతిపదికపై జరిగే ఎన్నికల పరంగా పీర్పడే స్వతంత్ర ప్రభుత్వానికి అధికారం అప్పగించవలసిన బాధ్యత బ్రిటన్‌పై ఉన్నదని మన ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. మన అధ్యక్షుడు మక్రమా ఈవేళ లండన్ చేరుకున్నారు.

దక్షిణ రొడీషియా ప్రధాని ఇయాన్‌స్మిత్ కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి రావడం లేదు

పిల్లలమర్రి ప్రసంగం

(2 వ పేజీ తరువాయి)

రూపాయల చిల్లరఎత్తైజు సుంకం పెంచేడు 30 కోట్ల రూపాయలు వస్తున్నవి. ఇలాగే 8 రసనాయిలు మున్నగు నితాంతావసరపు అన్ని వస్తువులపై ఎత్తైజు సుంకాలు అనేకరెట్లు పెరిగిపోయాయి. ఈ వస్తులవిధానం కూడా ఈ అధిక ధరలకు దోహదం చేస్తున్నది. అంచేత వస్తులవిధాన్య కూడా పునర్విమర్శ చేసుకోవాలి.

ఆహారసమస్యకు ధరలను అదుపులోనికి తేవడానికి అదే కాదు మార్గం. నాగార్జున సాగర్ ప్రాజెక్టు 1956లో, తుంగభద్ర ఎగువ కాల్వను 1945 లోను ప్రారంభించారు. కాని అవి యిప్పటికీ ఎప్పుడు పూర్తి అవుతాయో చెప్పే స్థితిలో లేదు. ఇన్నేసి సంవత్సరాలు లక్షలకొలది ఎకరాలను పాగులోకి తీసుకువచ్చి కొన్ని లక్షల టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండించగల ప్రాజెక్టులు నిర్మాణంలో వుండిపోతే, ఆహారసమస్య అలాగ పరిష్కారం అవుతుంది: 1964 లో నాగార్జున సాగర్‌క్రింద 2.3 లక్షల ఎకరాలకు నీరు యివ్వబడి పాగులోకి తీసుకురాబడుతుందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పినట్లు పత్రికల్లో పడింది. మళ్ళ యిప్పుడు 1966 లోపలగాని, నీరు అందివ్వబడదని, గవర్నర్ ప్రసంగంవల్ల అర్థం అవుతున్నది. అలాగే చిన్నతరహా మధ